
క్రైమ్ మిర్రర్ ®
THE
Voice of Anti Corruption

హైదరాబాద్
29-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 39

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





# కెసిఆర్ ఫ్యామిలీ గేమ్!

## కవిత పార్టీ ఏర్పాటు వెనుక గులాబీ బాస్

బిజెపితో బీఆర్ఎస్ జత

తెలంగాణ సెంటిమెంట్ రగిలించే బాధ్యత కుమార్తెకు

ద్విముఖ వ్యూహంలో పొలిటికల్ చాణుక్యుడు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కల్వకుంట్ల కవిత ప్రస్తావన ఎక్కువగా జరుగుతోంది. ఆమె స్థాపించిన టిఆర్ఎస్ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే కొత్త పార్టీ ఏర్పాటు వెనుక కేసీఆర్ వ్యూహం దాగి ఉందా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. భవిష్యత్తులో

మిగతా 2లో



# అధికారంపై విజయ్ ధీమా

### క్యాబినెట్ లోకి ఎవరిని తీసుకోవాలో

### ప్రాబబుల్స్ జాబితా రూపొందిస్తున్న దళపతి

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని విశ్వాసం

తమిళనాడు ప్రజలపై టీవీకే నమ్మకం

మూడో స్థానానికే పరిమితమంటున్న సర్వేలు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుపై తమిళగ వెట్రి కళగం (టీవీకే) అత్యంత ధీమాగా ఉంది. గెలవబోయేది తామేనని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అంటోంది. అంతేకాదు.. అధికారంలోకి వస్తే ఎవరెవరిని మంత్రులుగా చేయాలన్న దానిపై ప్రాబబుల్స్ జాబితాను కూడా సిద్ధం చేసుకుంటున్నారు టీవీకే అధినేత విజయ్. వాస్తవానికి టీవీకేతోపాటు అధికార డీంఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే కూడా ఎవరికి వారు తామే గెలుస్తామన్న ధీమాతో ఉన్నాయి. సీట్ల విషయంలో ఎవరి అంచనాల్లో వారు ఉన్నారు.

- మిగతా 2వ పేజీలో

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఫలితాల వెల్లడికి మరో 8 రోజుల సమయం ఉండటంతో డీఎంకే, అన్నాడీఎంకే, టీవీకేల అభ్యర్థులు ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. కానీ, పోలింగ్‌కు ముందు సర్వేల్లో ప్రధాన పోటీ అధికార డీఎంకే, అన్నాడీఎంకే మధ్యే ఉంటుందని, నటుడు విజయ్ నాయకత్వంలోని టీవీకే మూడో స్థానంతోనే సరిపెట్టుకుంటుందని తేలింది. ఒక్కో స్థానంలో 15- 20వేల వరకు ఓట్లు టీవీకే దక్కుతాయని బలంగా

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### అన్నదాత కోసం తెలంగాణ ప్రభుత్వం కొత్త కార్యక్రమం

గ్రామాల్లో పర్యటించనున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

వివిధ అంశాలపై రైతులకు బృందాలతో అవగాహన



మిగతా 2లో

# 'టిఆర్ఎస్' చుట్టూ రాజకీయం!


కవిత కొత్త పార్టీ చివరిన అసోసియేషన్

రాజకీయ పార్టీ కాదంటూ ఎద్దేవా చేస్తున్న బిఆర్ఎస్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో రాజకీయ ప్రకంపనలకు కారణమయ్యారు కల్వకుంట్ల కవిత. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ రాజకీయాల్లో ఒక రకమైన సంచలనాన్ని తెర తీశారు.

మిగతా 2లో

# తెలంగాణలో టిడిపి రీఎంట్రి



- సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం
- కవిత పార్టీ ప్రకటన తర్వాత పెరిగిన టాక్
- మాతృ పార్టీ వైపు ఎదురుచూస్తున్న గులాబీ నేతలు




**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో టిడిపి రీఎంట్రీ ఇవ్వనుందా? ఇదే సరైన సమయమని ఆ పార్టీ హై కమాండ్ భావిస్తోందా? గులాబీ పార్టీ ఇబ్బందులు పడుతున్న వేళ పాత బృందమంతా టిడిపి వైపు చూస్తుందా? అందుకే చంద్రబాబు కీలక ప్రకటనకు సిద్ధపడుతున్నారా? అంటే అవుననే సమాధానం

మిగతా 2లో

# నేడే తెలంగాణ టెన్త్ ఫలితాలు..

## ఈసారి వాట్సాప్‌లోనూ రిజల్ట్స్!

నేడు మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పదో తరగతి ఫలితాలు

దాదాపు 5.15 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం వెల్లడి

ఈ ఏడాది కొత్తగా వాట్సాప్‌లోనూ ఫలితాలు తెలుసుకునే సౌకర్యం

నిర్ణీత నంబర్‌కు 'హాయ్' అని పంపి రిజల్ట్స్ సులభంగా పొందొచ్చు



# ఫ్యూచర్ సిటీలో సీపీ భవనానికి సీఎం రేవంత్ శంకుస్థాపన

## శుక్రాచార్యుడు ఫాంహౌస్ లో పడుకున్నాడు..

- మారీచుడు, సుబాహుడు జనంలో తిరుగుతున్నారు: రేవంత్ రెడ్డి సెటైర్లు
- ప్రపంచస్థాయి నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామని హామీ
- రైతులు భూములిచ్చి సహకరించాలని విజ్ఞప్తి
- ప్రతిపక్షాల మాటలు పట్టించుకోనని వ్యాఖ్య

మిగతా 3లో



# విశాఖలో రైల్వే జోన్ తాత్కాలిక కార్యాలయాన్ని సందర్శించిన చంద్రబాబు, అశ్వినీ వైష్ణవ్

ఏపీలో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష

2026 జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని విజ్ఞప్తి

కొత్త జోన్‌లో అరకు-కొత్తవలస, కర్నూలు-డోన్ సెక్షన్లను విలీనం చేయాలని సూచన

దక్షిణ కోస్తా రైల్వే జోన్ (ఎస్ సీఓఆర్) కార్యకలాపాలను ఈ ఏడాది జూన్ 1వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

మిగతా 2లో



# తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్

ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందనున్న శివధర్ రెడ్డి

సీవీ ఆనంద్‌ను డీజీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ సీపీగా పనిచేసిన సీవీ ఆనంద్

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి ఈ నెల 30వ తేదీతో ఉద్యోగ విరమణ పొందనున్న నేపథ్యంలో, సీవీ ఆనంద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కట్టుబడి ఉన్నామన్న మోదీ

కాంగ్రెస్, ఎస్పీ, టీఎంసీ మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయి: నరేంద్రమోదీ

పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రయత్నించామని వెల్లడి

కాంగ్రెస్, ఎస్పీ, తృణమూల్ వంటి నీచ రాజకీయం వల్ల చట్టం అమల్లోకి రాలేదని విమర్శ



మిగతా 2లో

# అధికారంపై విజయ్ ధీమా

నమ్ముతున్నారు. ఇవే ప్రధాన పార్టీల గెలుపోటములను నిర్ణయిస్తాయనే భావిస్తున్నారు. పలుచోట్ల ఫలితాలను టీవీకే తారుమారు చేస్తుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**కీలక నేతలతో విజయ్ భేటీ**

రెండు రోజుల క్రితం టీవీకే కార్యాలయంలో కీలక నేతలతో విజయ్ సమావేశమై పోలింగ్ సరళి, ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి? అనే తదితర అంశాలపై సమాలోచనలు చేశారు. పోలింగ్ శాతం, టీవీకేకు అనుకూలించే అంశాలు, సవాళ్ల గురించి వారిని విజయ్ అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకోవడంతోనే పోలింగ్ రికార్డు స్థాయిలో నమోదయ్యిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్న విజయ్.. టీవీకే విజయానికి ఇదే దోహదం చేస్తుందని ఆయన తెలిసింది.

ఈ క్రమంలోనే అధికారంలో వస్తామనే ధీమాతో ఆయన క్యాబినెట్ ప్రాబబుల్స్ జాబితాను కూడా సిద్ధం చేశారనే ప్రచారం జరుగుతోంది. టీవీకే నాయకులు ఇంకో అడుగు ముందుకేసి తమ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించినట్టు పోస్టర్లు వేసి, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఇక, ఒంటరిగా పోటీచేసిన టీవీకే.. మొత్తం 234 చోట్ల అభ్యర్థులను నిలబెట్టింది. కానీ, ఎడప్పాడిలో మాత్రం ఆ పార్టీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో అక్కడ స్వతంత్ర అభ్యర్థికి విజయ్ మద్దతు ప్రకటించారు. అయితే, ఈ ఊహాగానాలు నిజమవుతాయా? లేదా? అనేది మే 4న తేలిపోనుంది.

# 'టిఆర్ఎస్' చుట్టూ రాజకీయం!



## ముందు గట్టి యుద్ధం..

తెలంగాణ రాష్ట్ర సమితి అనే అస్తిత్వాన్ని కెసిఆర్ ఏనాడో విడిచిపెట్టారు. దానిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. తెలంగాణ సెంటిమెంటును వదిలేసారు. ఈ శూన్యాన్ని భర్తీ చేసేందుకే కవిత వ్యూహాత్మకంగా టిఆర్ఎస్ అని పేరు వచ్చేలా కొత్త పార్టీకి పేరు పెట్టుకున్నారు. పేరు ఎలా ఉన్నా తమ జెండా, అజెండా తెలంగాణ అస్తిత్వం అని కవిత వర్గం గట్టిగానే చెబుతోంది. కేవలం సాంకేతిక పరమైన కారణాలతోనే పార్టీ పేరు చివరన అసోసియేషన్ అని పెట్టాల్సి వచ్చిందని.. అంతమాత్రాన గులాబీ పార్టీ విమర్శించాల్సిన పనిలేదని తేల్చి చెబుతోంది. అయితే ఇప్పటివరకు పార్టీ పేరు విషయంలో వివాదం జరిగింది. రాజకీయంగా రెండు పార్టీల మధ్య ఎటువంటి కొట్లాట జరుగుతుంది అనేది ఇప్పుడు హాట్ టాపిక్.

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు కవిత చుట్టూ తిరుగుతున్నాయి. అయితే ఆమె పార్టీ పేరు చివరన అసోసియేషన్ అనే పదాన్ని చేర్చడంపై రకరకాల చర్చి నడుస్తోంది. ఇది సాంకేతిక కారణమా? లేక రాజకీయ వ్యూహమా? అన్నది తెలియడం లేదు. గులాబీ పార్టీ మాత్రం తెలంగాణ రాష్ట్ర సేనను ఒక స్వచ్ఛంద సంస్థతోనే పోల్చుతోంది. అది ఎంత మాత్రం రాజకీయ పార్టీ కాదని తేల్చి చెబుతోంది.

**నిబంధనలు ఒప్పుకోకపోయేసరికి..**

టిఆర్ఎస్ ను మరోసారి పునరుద్ధరించి తెలంగాణ రాష్ట్ర సేనగా పేరు పెట్టారు అనేది ఇప్పటివరకు తెలిసిన విషయం. కానీ టిఆర్ఎస్ చివరన అసోసియేషన్ అనే పేరును పెట్టడం వెనుక చాలా రకాల పరిణామాలు జరిగినట్లు తెలుస్తోంది. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఏదైనా కొత్త రాజకీయ పార్టీని నమోదు చేసేటప్పుడు.. ఇప్పటికే ఉన్న పేర్లను లేకుంటే రిజిస్టర్డ్ పార్టీల పేర్లను పోలి ఉంటే.. అటువంటి పేర్లను అనుమతించరు. తెలంగాణ రాష్ట్ర సమితి అనేది గతంలో రిజిస్టర్ అయిన పేరు. అది ప్రస్తుతం భారత రాష్ట్ర సమితిగా మారింది. కానీ రికార్డుల్లో పాత పేరుతో ఉంది. దీంతో సాంకేతికంగా ఇబ్బందులు ఎదురయ్యాయి. అందుకే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం కావడానికి.. తెలంగాణ రాష్ట్ర సేన అనే పేరుకు చివరన అసోసియేషన్ అనే పదాన్ని చేర్చాల్సి వచ్చిందని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**సోషల్ మీడియాలో ఎదురుదాడి..**

అయితే తెలంగాణ రాష్ట్ర సేన చివరిలో అసోసియేషన్ పేరును అస్త్రంగా చేసుకొని గులాబీ పార్టీ సోషల్ మీడియాలో కవితపై ఎదురుదాడికి దిగుతోంది. తెలంగాణ రాష్ట్ర సేన అసోసియేషన్ అనేది రాజకీయ పార్టీ కాదని.. అది కేవలం స్వచ్ఛంద సంస్థ మాత్రమేనని ప్రచారం చేస్తోంది. పార్టీ అని పిలిపించుకునే అర్హత లేక అసోసియేషన్ అని పెట్టుకున్నారని.. ఇది ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం అన్నది గులాబీ పార్టీ నుంచి వస్తున్న ఆరోపణ. అసలైన టిఆర్ఎస్ ఈఎన్ఏ తమదేనని.. కవిత ఏర్పాటు చేసింది కేవలం ఒక నామమాత్రపు వేదిక మాత్రమేనని గులాబీ దళం కొట్టి పారేస్తోంది. దీనిపై కవిత వర్గం గట్టిగానే స్పందిస్తోంది. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కొన్ని పదాలను చేర్చాల్సి ఉంటుందని.. అంతమాత్రాన అది రాజకీయ పార్టీ కాకుండా పోదని వారు చెబుతున్నారు.

# కెసిఆర్ ఫ్యామిలీ గేమ్!

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ శూన్యతను పూరించేందుకు కెసిఆర్ స్వయంగా రచించిన మాస్టర్ ప్లాన్ లో భాగమా? అనే అనుమానాలు కూడా చాలామందిలో ఉన్నాయి. పదేళ్లపాటు ఈ రాష్ట్రాన్ని పాలించిన ఒక ప్రాంతీయ పార్టీ నుంచి.. అదే కుటుంబానికి చెందిన సభ్యురాలు విడిపోయి కొత్త పార్టీ ఏర్పాటు చేయడం అంత సులువైన విషయం కాదు. కచ్చితంగా దీని వెనుక కేసీఆర్ మాస్టర్ ప్లాన్ ఉంటుందన్నది ఎక్కువమంది అనుమానం.

**సెంటిమెంటును వదలడంతోనే..**

తెలంగాణ సెంటిమెంటు ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్ర సమితికి తిరుగులేకుండా పోయింది. ఎప్పుడైతే భారత రాష్ట్ర సమితిగా మారిందో నాడే తెలంగాణ సమాజానికి దూరమైంది కేసీఆర్ పార్టీ. దీనిపై కేసీఆర్ కు స్పష్టమైన అవగాహన కూడా ఉంది. జాతీయస్థాయిలో ఉన్న పరిణామాలు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థిగా మారిన తరుణంలో.. బిజెపితో పొత్తు.. లేకుంటే విలీనం అనేది అనివార్యంగా కనిపిస్తోంది. బిజెపితో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకున్న మరుక్షణం తెలంగాణలో పక్కా ప్రాంతీయ వాదాన్ని వినిపించే మరో పార్టీకి అవకాశం చిక్కుతుంది. అయితే ఆ ఛాన్స్ వేరొకరికి ఇవ్వకుండా.. తన కుమార్తె కవితతో పార్టీ పెట్టించారు అనేది కెసిఆర్ పై వస్తున్న విమర్శ.

## బిజెపితో పొత్తు..

ప్రస్తుతం ఉన్న పరిస్థితులు చూస్తుంటే బిఆర్ఎస్ ముందు ఉన్న ఏకైక ఆప్షన్ బిజెపి. కాషాయ దళంతో జతకట్టి రాజకీయంగా పూర్వ వైభవం సాధించాలి. అదే సమయంలో తెలంగాణ సెంటిమెంటును బలంగా ఉంచే ఒక ప్రాంతీయ పార్టీ కావాలి. అందుకే కవితను అలా సెట్ చేసారు కెసిఆర్. కవిత మళ్లీ గ్రామీణ స్థాయిలోకి వెళ్లి తెలంగాణ సంస్కృతి, సెంటిమెంట్ ఆధారంగా పార్టీని నిర్మించవచ్చు. రేపు ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రాంతీయ పార్టీ రూపంలో కవిత బలమైన పోటీదారుగా ఉంటారు. అవసరం అనుకుంటే కొన్ని స్థానాల్లో కవిత గెలిస్తే కింగ్ మేకర్ అయ్యే అవకాశం ఉంది. ఒక్క పార్టీకి తన కుమారుడు కేటీఆర్ ను.. మరో బలమైన ప్రాంతీయ పార్టీని కుమార్తె కవితకు అప్పగించడం ద్వారా కేసీఆర్ ద్విముఖ వ్యూహంతో ఉన్నట్టు అర్థం అవుతోంది. అయితే ప్రజలకు ఇది తెలియకుండా ఉంటేనే ఈ మంత్రాంగం పనిచేస్తుంది. లేకుంటే మాత్రం వికటిస్తుంది. ప్రస్తుతం అపజయాలతో కెసిఆర్ వెనక్కి తగ్గారు. కానీ ఆయన వ్యూహాలు ఎవరికి అందనంతగా ఉంటాయి. ఇప్పుడు ఈ ఫ్రెండ్లీ ఫ్యామిలీ మ్యాచ్లో ఎలా నెగ్గుకొస్తారో చూడాలి..

ఆపై పార్టీ పేరు విషయంలో కూడా మళ్లీ టిఆర్ఎస్ వచ్చేలా ప్రణాళిక రచించింది కూడా ఆయనేనని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.

**ఆ ఆలోచనతోనే కుమార్తెకు...**

తెలంగాణ సెంటిమెంట్తో రెండుసార్లు అధికారంలోకి వచ్చారు కెసిఆర్. ప్రజలు మరోసారి ఛాన్స్ ఇవ్వలేదు. ప్రజల వైఖరి మారుతోందని కెసిఆర్ కూడా గ్రహించారు. అందుకే ప్రత్యామ్నాయంగా తన కుమార్తె కవితను ప్రోత్సహించడం ప్రారంభించారు. అందుకే తెలంగాణ ఆత్మగౌరవం, సెంటిమెంట్ వంటి అంశాలను కవిత భుజానికి ఎత్తుకున్నారు. అనివార్య పరిస్థితుల్లో కెసిఆర్ పార్టీ బిజెపితో జతకడితే.. తమ కుటుంబంలోనే ఒక ప్రాంతీయ పార్టీ ఉంటుందన్న ఆలోచనతోనే కవితతో ఈ పని చేయించారు అనేది తెలంగాణ పొలిటికల్ పండితుల వాదన. ప్రాంతీయ పార్టీ అస్తిత్వాన్ని తన కుటుంబ సభ్యుల ద్వారా భద్రపరుచుకోవాలన్న ఆలోచనలో పుట్టుకొచ్చిందే కవిత టిఆర్ఎస్ అని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం ఉంది.

# తెలంగాణలో టిడిపి రీఎంట్రీ

వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. కవిత పార్టీ ప్రకటన తర్వాత తెలంగాణలో టిడిపి రీఎంట్రీ ఇస్తుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

**చాలామంది నేతలు సిద్ధం..**

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై చంద్రబాబు దృష్టి పెట్టినట్లు ఎప్పటినుంచో వార్తలు వచ్చాయి. ఒకటి రెండుసార్లు చంద్రబాబు ఎన్టీఆర్ భవన్ కు కూడా వెళ్లారు. తెలంగాణ పార్టీ నేతలతో సమావేశం అయ్యారు కూడా. మరోవైపు తీగల కృష్ణారెడ్డి, బాబు మోహన్ లాంటి నేతలు తిరిగి టిడిపిలోకి వచ్చేందుకు సిద్ధపడ్డారు. ఆ ఇద్దరు మాత్రమే కాదు టిడిపి తెలంగాణలో రీఎంట్రీ ఇస్తే చాలామంది నేతలు ఆ పార్టీలో చేరే అవకాశం ఉంది. కానీ చంద్రబాబు వ్యూహాత్మకంగానే అక్కడ పార్టీని బలోపేతం చేయలేదన్న టాక్ వచ్చింది. మరోసారి టిడిపి రీయంట్రీ ఇస్తే కెసిఆర్ దానిని అనుకూలంగా మలుచుకుంటారన్నది ఒక ఆందోళన. కానీ ఇప్పుడు ఆయనపై కుమార్తె కవిత తిరుగుబాటు చేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టిన పార్టీగా గులాబీ పార్టీని అభివర్ణించారు. ఎప్పుడైతే తెలంగాణ రాష్ట్ర సెంటిమెంటును మరిచి భారత రాష్ట్ర సమితిగా మార్చారో.. అప్పుడే తెలంగాణ ఉద్యమం నుంచి ఆ పార్టీ పక్కకు వెళ్లిపోయింది అంటూ కవిత ఆరోపణలు చేశారు. దీంతో గులాబీ పార్టీలో కొనసాగుతున్న టిడిపి నేతలు ఇప్పుడు పునరాలోచనలో పడ్డారు.

**కెసిఆర్ పనైపోవడంతో..**

కవిత పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ రీఎంట్రీ పై అనేక రకాల వార్తలు వస్తున్నాయి. గులాబీ పార్టీలో కొనసాగుతున్న టిడిపి నేతలంతా ఇప్పుడు మాతృ పార్టీ వైపు చూస్తున్నట్లు ప్రచారం మొదలైంది. దానికి కారణం లేకపోలేదు. చంద్రబాబును అడ్డం పెట్టుకొని ప్రత్యేక రాష్ట్ర సెంటిమెంట్తో రెచ్చిపోయే వారు కేసీఆర్. అందుకే వరుసగా టిడిపి అక్కడ బలహీనం అవుతూ వచ్చింది. రాజకీయ అవకాశాలు వెతుక్కుంటూ చాలామంది టీడీపీ నేతలు గులాబీ పార్టీని ఆశ్రయించారు. కేవలం రాజకీయం కోసమే వారు వెళ్లిపోయారు తప్ప చంద్రబాబు పై కోపం కాదు. కానీ ఇప్పుడు టిడిపి అవసరాన్ని తెలంగాణ సమాజం గుర్తిస్తోంది అనే టాక్ ప్రారంభం అయింది. తెలంగాణ సమాజంలో చంద్రబాబు పై ఉన్న కోపం కూడా తగ్గిపోయింది. అక్కడ అన్ని పార్టీల నేతలు చంద్రబాబు పట్ల సానుకూలత చూపుతున్నారు. అందుకే ఇప్పుడు టిడిపి రీఎంట్రీ కి సరైన సమయం అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

**ఆ పార్టీలో ఉన్నది టిడిపి వారే..**

పేరుకే అది గులాబీ పార్టీ కానీ పార్టీ అధినేత కేసిఆర్ నుంచి కిందిస్థాయి క్యాడర్ వరకు అంతా టిడిపి దే. కెసిఆర్ కుటుంబంలో జరుగుతున్న రాజకీయ వ్యవహారాలు ఇప్పుడు క్యాడర్ కు మింగుడు పడడం లేదు. ఇటువంటి సమయంలో తెలుగుదేశం పార్టీ ఎంట్రీ ఇస్తే ఆ పార్టీ గొడుగు కిందకు చేరేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారు. పైగా సీఎం రేవంత్ రెడ్డి టిడిపి ఎదిగేందుకు ఎంతో కొంత సహకరిస్తారు. మరోవైపు బిజెపితో కూడా టిడిపికి జాతీయ స్థాయిలో స్నేహం ఉంది. తెలంగాణలో టిడిపి బలపడితే తమకు రాజకీయంగా అండగా నిలుస్తుందని బిజెపి నమ్మకం. ఇలా పరిస్థితులన్నీ కలిసి వస్తుండడంతోనే తెలంగాణలో తెలుగుదేశం రీఎంట్రీ ఇస్తుందన్న టాక్ మొదలైంది. మరి ఇందులో ఎంతవరకు వాస్తవం ఉందో చూడాలి.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

పంటల సాగులో రైతులకు సరికొత్త పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమాన్ని అమలు చేయనుంది. 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' పేరుతో ఈ కార్యక్రమం చేపట్టనుంది. మే 23వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరగనున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామాలలో పర్యటిస్తారు. రైతులతో సమావేశమై సాగుకు సంబంధించి, వివిధ అంశాలను వారికి వివరిస్తారు. ఇందుకోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు, విద్యార్థులు, శాస్త్రవేత్తలతో కలిసి 200 బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ బృందాలు గ్రామాలలో పర్యటించి రైతులతో సమావేశం కానున్నాయి. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, సాగునీటి పొదుపు, ఎరువుల వినియోగం, యూరియా వాడకాన్ని తగ్గించటం వంటి అంశాలపై రైతులకు శాస్త్రవేత్తల బృందం శిక్షణ ఇస్తారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలోని రైతులకు పంపిణీ చేయడానికి 8 రకాల వరి వంగడాలను గుర్తించినట్లు చెప్పారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న రకాలనే రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ సోనా, బీపీటీ 5204, జైశ్రీరాం, కేఎన్ఎం 1638, హెచ్ఎంటీ, డబ్ల్యూజీఎల్ 44, టీజీసీ 1798, డబ్ల్యూజీఎల్ 962 రకాలను రైతులకు అందించనున్నట్లు వివరించారు. వానాకాలం ప్రారంభానికి ముందే రైతులకు విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఇక తెలంగాణపై ఈ ఏడాది ఎల్నినో ప్రభావం పడే అవకాశం ఉందని వ్యవసాయ మంత్రి పర్కొన్నారు. ఎల్ నినో కారణంగా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు.

# విశాఖలో రైల్వే జోన్ తాత్కాలిక కార్యాలయాన్ని సందర్శించిన చంద్రబాబు, అశ్వినీ వైష్ణవ్

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు విశాఖపట్నంలోని వీఎంఆర్డీఏ కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రైల్వే జోన్ కార్యాలయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్తో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రితో కలిసి దక్షిణ మధ్య, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కొత్త జోన్ కార్యకలాపాలు, ఆంధ్రప్రదేశ్లో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. కొత్తగా ఏర్పాటవుతున్న జోన్లో కొన్ని పాలనాపరమైన మార్పులు చేయాలని, మరికొన్ని సెక్షన్లను విలీనం చేయాలని కోరారు. ముఖ్యంగా ఏపీ రాష్ట్ర పరిధిలోని అరకు – కొత్తవలస, కర్నూలు – డోన్ సెక్షన్లను కొత్త జోన్లో కలపడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రాష్ట్రంలో రైల్ రూట్ డెన్సిటీ తక్కువగా ఉండటం వల్ల ఏపీని లాజిస్టిక్స్ హబ్గా మార్చాలన్న లక్ష్యానికి ఇబ్బంది కలుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పోర్టుల పరిధిలో ఉన్న ఇతర రాష్ట్రాల హింటర్ ల్యాండ్ను రైల్వే మార్గాల ద్వారా కనెక్ట్ చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కట్టుబడి ఉన్నామన్న మోదీ

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదాన్ని అడ్డుకున్నారని కాంగ్రెస్, సమాజ్వాదీ పార్టీ (ఎస్పీ), తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే వంటి ప్రతిపక్ష పార్టీలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని తెలిపారు. కాంగ్రెస్, ఎస్పీ, తృణమూల్ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయం వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని విమర్శించారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీ, పార్లమెంటులకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టంలేదని వ్యాఖ్యానించారు. అందుకే నాలుగు దశాబ్దాలుగా ఈ బిల్లును అడ్డుకున్నారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడమే కాకుండా, తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని మండిపడ్డారు. లోక్ సభ, శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహాయజ్ఞం ప్రారంభించడానికి సిద్ధమవుతున్నామని ఆయన అన్నారు. మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని అన్నారు. ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని, సాధారణ మహిళలు పార్లమెంటుకు, అసెంబ్లీకి రావడానికి తెచ్చిందని అన్నారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం మహిళలు కేవలం కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు.

# నేడే తెలంగాణ టెన్త్ ఫలితాలు..

శుభవార్త. రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు విద్యాశాఖ అధికారులు ఈ ఫలితాలను అధికారికంగా వెల్లడించనున్నారు. ఫలితాల విడుదలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఈ ఏడాది మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఏప్రిల్ 23వ తేదీ నాటికే జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. వాస్తవానికి మే మొదటి వారంలో ఫలితాలు ప్రకటించాలని తొలుత భావించినప్పటికీ, ఆ గడువు కంటే ముందే ఫలితాలను విడుదల చేస్తుండటం గమనార్హం. ఈ విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ ఎస్సెస్సీ బోర్డు ఒక వినూత్న సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు తమ ఫలితాలను సులభంగా వాట్సాప్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఇప్పటికే హాల్టికెట్లను వాట్సాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకునే అవకాశం కల్పించిన బోర్డు, ఇప్పుడు అదే తరహాలో ఫలితాలను అందించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే వాట్సాప్ ద్వారా హాల్టికెట్ డౌన్లోడ్ చేసుకున్న విద్యార్థుల మొబైల్ నంబర్కు ఫలితాల మెమో ఆటోమేటిక్గా వస్తుంది. ఒకవేళ ఆ సదుపాయం వినియోగించుకోని వారు, తమ ఫలితాలను తెలుసుకోవాలంటే.. 80969 58096 అనే వాట్సాప్ నంబర్కు 'ఎఙ' అని సందేశం పంపించాలి. ఆ తర్వాత 'హాజ =వంబశ్రీం' అని టైప్ చేసి, హాల్టికెట్ నంబర్ వంటి వివరాలు నమోదు చేస్తే, ఫలితం వారి ఫోన్ స్క్రీన్పై ప్రత్యక్షమవుతుంది.

# మతాలు, పాలకులు మారినా కులవ్యవస్థ మారలేదు

- కుల నిర్మూలన జరగకుండా సోషలిస్ట్ వ్యవస్థ సాధ్యం కాదు
- సాంస్కృతిక రంగంలో కుల నిర్మూలన ఉద్యమాలు ముఖ్య భూమిక కావాలి
- బహుముఖ పోరాటాలతోనే కుల నిర్మూలన
- అన్ని సంఘాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి
- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కుల నిర్మూలన జరగకుండా మానవ సమానత్వం రాదనీ, మానవ సమానత్వం రాకుండా సోషలిస్ట్ వ్యవస్థ సాధ్యం కాదని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు తెలిపారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం ఖమ్మం లోని రమణగుట్ట ప్రాంతంలో జిల్లా స్థాయి కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కైలాబ్ మాట్లాడుతూ బహుముఖ పోరాటాలతోనే కుల నిర్మూలన జరుగుతుందన్నారు. కుల నిర్మూలన కోరుకునే సంఘాలన్ని ఐక్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కార్యాచరణ చేపట్టాలని ఆయన సూచించారు. దేశంలో మతాలు మారినా, పాలకులు మారినా, స్వాతంత్ర్యం తర్వాత పాలించే పార్టీలు మారినా కుల వ్యవస్థ పోలేదని ఆయన గుర్తుచేశారు. కులం పునాది, దాని వేళ్లు చాలా వైపులా వ్యాపించి ఉన్నాయనీ, దాన్ని ప్రజల మనసుల నుంచి పెకలించి వేయడం అంత సులభమేమి కాదన్నారు. విజ్ఞాన సమాజం, చదువుకున్న వారుండే హైదరాబాద్ లాంటి మహానగరంలో కూడా కుల వివక్ష కనిపిస్తుందంటే కుల నిర్మూలన లక్ష్యానికి ఎంత దూరంలో ఉన్నామో అర్థం చేసుకోవాలని కోరారు. అధికారం, దోపిడీ, పని చేయకుండే సంపద పోగు చేసుకునే వారికి కులంతో లాభం. కులం తనంతట తాను పోదు. ఆ భావజాలాన్ని బద్దలు కొట్టాలి. అన్ని రంగాల్లోనూ కుల నిర్మూలన కోసం ప్రయత్నాలు జరగాలి. సాంస్కృతిక రంగంలో ఈ దిశగా ఎక్కువ ప్రయత్నాలు జరగాలి. కుల వ్యవస్థపై పోరాటమే అంబేద్కర్ కు నిజమైన నివాళి. వాయిద్యాలు, జానపద పాటలు నిరక్ష్యరాస్యులైన గ్రామీణుల నుంచి వచ్చాయనీ, వాటిని వారి కోసమే ఉపయోగించాలి. శత్రువు వాటిని కుల వ్యవస్థను కాపాడుకునేందుకు ఉపయోగించుకుం టున్నారు. దాన్ని తిప్పికొట్టాలి. కులాలు సమానం కాకుండా సామరస్యత ఎలా సాధ్యం? అన్ని కులాలు సమానమే అయినప్పుడు అసలు కులమెందుకు? అనేది సమర్థించే వారు చెప్పాలి. కుల సామరస్యత అనేది బోగస్. కుల నిర్మూలనే జరగాలి. అంబేద్కర్ కుల నిర్మూలన అంశాన్ని రాజ్యాంగంలో చేర్చేందుకు ప్రయత్నిస్తే నాడు అడ్డుకున్నారు. సాంస్కృతిక రంగంలో కుల నిర్మూలన ముఖ్య భూమికగా మారాలి..... అని ఆయన సూచించారు.



### ఆ శక్తులను గద్దె దించాలి

–కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ కులరహిత సమాజ వ్యతిరేక శక్తులను గద్దె దించితేనే కుల నిర్మూలన సాధ్యమవుతుందని వారు తెలిపారు. కులరహిత సమ సమాజం కోసం అందరం కలిసికట్టుగా పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు. కుల వ్యవస్థ వద్దంటున్న శక్తులన్ని సంఘటితం కావాలని సూచించారు. గత నెల రోజులుగా కేవీపీఎస్ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అనేక కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలు కులాన్ని పెంచిపోషిస్తున్నాయని విమర్శించారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలించాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఇస్తే, ఆ రాజ్యాంగాన్నే మార్చాలనీ, నిర్వీర్యం చేయాలనీ, ఇచ్చిన హక్కులను కాల రాయాలనీ, సామాజిక ఉద్యమాలను అణచివేస్తూ, ప్రక్కదారి పట్టిస్తూ మత రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులరహిత సమాజం కోసం పోరాడే శక్తులు, దోపిడీ రహిత సమాజం కోసం కలిసి రావాలని కోరారు. ఆ దిశగా ఒక కార్యాచరణ రూపొందించుకుని కేవీపీఎస్ ముందుకెళ్తుందని తెలిపారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ.. కుల వివక్ష రూపం మార్చుకుందే తప్ప సమాజం నుంచి పూర్తిగా తొలగిపోలేదని తెలిపారు. గ్రామాల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కనిపిస్తూనే ఉందన్నారు. కులంతార వివాహాలు చేసుకున్న వారి పట్ల కులదురహంకార హత్యలు, దాడులు జరుగుతున్న హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్న నాయకులు మాట్లాడరెందుకు? అని ఆయన ప్రశ్నించారు. గరికపాటి నరసింహారావు, చినజీయర్ స్వామిలు కులాన్ని పొగుడ్తూ మాట్లాడే మాటలను స్కైలాబ్ బాబు ఎండగట్టారు. కులం లేని సమాజం కోసం కమ్యూనిస్టులు, ప్రగతిశీల శక్తులు, ఇతరులు కలిసి రావాలని కోరారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలు పేదలు, దళితులు, అణగారిన వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అణచివేస్తున్నాయని విమర్శించారు. సాంస్కృతిక సారథితో కుల నిర్మూలన ప్రచారం నిర్వహించాలనీ, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర ప్రభుత్వమే సుప్రీంకోర్టు బెంచ్ కు వెళ్లాలనీ, చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలనీ, హిందూ సమ్మేళనాల్లో మనిషిని మనిషిగా గుర్తిస్తారా? అనే అంశాలపై గ్రామ స్థాయి నుంచి ఇతర సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలు చేయనున్నట్టు ఆయన ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ప్రజా, సామాజిక సంఘాల జిల్లా నాయకులు బండి రమేష్, మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు, విష్ణు, బండారు రమేష్, పారుపల్లి జాన్సీ, బోడపట్ల సుదర్శన్, కోరిపల్లి శ్రీనివాస్, కత్తి నెహ్రూ, పి వి సిద్ధార్థ, పాగి వెంకన్న పమ్మి రవి, కెవిపిఎస్ నాయకులు కొమ్ము శ్రీను, పాపిట్ల సత్యనారాయణ నకరికంటి చిరంజీవి కర్లకుంట నరేష్, గుమ్మడి భిక్షం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ డీజీపీగా అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను ఇటీవలే యూపీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో సీవీ ఆనంద్‌తో పాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా ఉన్నారు. ఈ ముగ్గురిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను ప్రభుత్వం డీజీపీగా నియమించింది. సీవీ ఆనంద్ 1991 బ్యాచ్‌కు చెందిన అధికారి. ఆయన హైదరాబాద్ సీపీగా, ఏసీబీ డీజీగా పనిచేశారు. ప్రస్తుతం తెలంగాణ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఇకపై ఆయన రాష్ట్ర పోలీస్ బాస్ గా నూతన బాధ్యతలు చేపడతారు.

# ఫ్యూచర్ సిటీలో సీపీ భవనానికి సీఎం రేవంత్ శంకుస్థాపన

కొంత మంది ఫ్యూచర్ సిటీ నిర్మాణం విషయంలో తనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని రేవంత్ అన్నారు. "మీరు ఏడుస్తూనే ఉండండి.. నేను చేసుకుంటూ పోతూనే ఉంటా" అంటూ తనదైన శైలిలో ప్రతిపక్షాలకు చురకలు అంటించారు. శుక్రాచార్యుడు ఫాంహౌస్ లో పడుకున్నాడని, మారీచుడు, సుబాహుడు జనంలో తిరుగుతున్నారంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను ఉద్దేశించి అన్నారు. టోక్యో, సియోల్, సింగపూర్ వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడేలా ఫ్యూచర్ సిటీని నిర్మించడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ దిశగా రోడ్లు సహా అన్ని మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా జూన్ 2లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణాన్ని పూర్తిచేస్తామని తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు రాష్ట్రానికే తలమానికం అని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ సేవలు ప్రపంచవ్యాప్తంగా అందాయని తెలిపారు. ఐటీ, డిఫెన్స్, ఫార్మా ఎగుమతుల్లో నగరం చాలా అభివృద్ధి చెందిందన్నారు. రానున్న రోజుల్లో భాగ్యనగరానికి మరిన్ని పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ కోసం రైతులు భూములిచ్చి సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. అందరికీ కచ్చితంగా పరిహారం అందిస్తామన్నారు. అధికారులు వారికి వివరించి నచ్చజెప్పాలన్నారు. అప్పుడే ప్రపంచస్థాయి నగరానికి పునాదులు పడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పూర్తయితే హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 70-80 కి.మీ దూరం తగ్గుతుందన్నారు. కేంద్రం తీసుకురానున్న ఏడు హైస్పీడ్ రైళ్లలో మూడు రాష్ట్రం నుంచి వెళుతున్నాయని సీఎం తెలిపారు. బెంగళూరు నుంచి హైదరాబాద్, శంషాబాద్ నుంచి ముంబై, శంషాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్లు రాబోతున్నాయని పేర్కొన్నారు.

# టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి

**టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు**



**క్రైమ్ మిర్రర్ నేలకొండపల్లి** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించు రాష్ట్ర విద్యా సదస్సుకు జిల్లాలోనీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి విజయవంతం చేయ్యాలని టీపీటీఎఫ్ టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు పిలుపునిచ్చారు. స్థానిక ఉన్నతపాఠశాల నేలకొండపల్లి సెన్సెస్ శిక్షణా తరగతుల నందు నందు పాల్గొని సదస్సుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. విద్య అందరికీ సమానంగా అందకుండా విధానాలు రూపొందిస్తున్న తున్నదని అవేదనవ్యక్తంచేశారు. విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నిధులను కేటాయించడం లేదని, రేషనలైజేషన్ పేరుతో వందలాది ప్రభుత్వ పాఠశాల మూసివేతకు రంగం సిద్ధం చేస్తున్నదని వాపోయారు. ఇటువంటి సందర్భంలో ప్రభుత్వ బడుల పరిరక్షణ కోసం, విద్య అందరికీ సమానంగా అందడం కోసం, విద్య ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని నైబర్హుడ్ కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్యఅతిథిగా పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ , అతిథిగా ప్రొఫెసర్ ఎం కోదండరాం హాజరుకానున్నారు. నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విలువలు" అను అంశంపై విద్యాపరిరక్షణ కమిటీ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ , "తెలంగాణలో అసమాన విద్య విద్యారంగ సంక్షోభం" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ రాజకీయాలు" అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె.శ్రీనివాస్ గారువిద్యా సదస్సులో ప్రసంగించనున్నారు।ూ=జ వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను అన్నింటిని ఏక మొత్తంలో చెల్లించాలని, ఉద్యోగ విరమణ పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని,ఛూూ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని,జు౹ూ ఆరోగ్య కార్డులకు సంబంధించిన స్పష్టమైన నిబంధనలు జారీ చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి డిఏలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరావు రామారావు మండల సబ్ కమిటీ బాధ్యతలు చీనా నాగేశ్వరరావు, జ్యోతిర్మయి, జ్యోతి, కోటేశ్వరరావు,గోవింద్ రెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు

# విరాట్ హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లిలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాల్లో సాధించినటువంటి విజయాలు ఎదుర్కోవాల్సినటువంటి సవాళ్లను వివరించటం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో హిందూ సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నేలకొండపల్లిలో మంగళవారం 28 వ తారీఖున శ్రీకర గార్డెన్లో జరిగే విరాట్ హిందూ సమ్మేళనం కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచారం మన జీవన విధానం భవిష్యత్తులో మనం ఎదుర్కోవాల్సినటువంటి అనేక అంశాలను గురించి వివరించటం కోసం విశ్వహిందూ పరిషత్ జాతీయ సదస్సులు మాన్యశ్రీ వై రాఘవులు జీ మరియు సనాతన ధర్మ ప్రచారకర్త శ్రీమతి సంకేపల్లి కీర్తన రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలు గా విచ్చేయుచున్నారు. కావున మండలంలో ఉన్న హిందూ బంధువులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల ఆహ్వాన కమిటీ పిలుపునిచ్చింది

# రాష్ట్రంలో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్ నిల్వలు

**పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**

హైదరాబాద్,ఏప్రిల్28 : రాష్ట్రనీలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉన్నట్లు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 27 వ తేదీన డిమాండ్ ను మించి పెట్రోల్ , డీజిల్ లను 29,939 కిలో లీటర్లు సరఫరా చేసినట్లు వివరించారు. సగటున రోజుకు 5,883 కిలో లీటర్లు పెట్రోల్, 7,348 కిలో లీటర్లు డీజిల్ కు డిమాండ్ ఉండేదని ఆయన తెలిపారు. కానీ 27 వ తేదీన 11,490 కిలో లీటర్లు పెట్రోల్, 18,449 కిలో లీటర్లు డీజిల్ ను వాహనదారులకు సరఫరా చేసినట్లు తెలిపారు. సరఫరాను క్షేత్ర స్థాయి అధికారులు, పెట్రోల్ కంపెనీల ప్రతినిధులతో రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అపోహలతో పెట్రోల్, డీజిల్ ను నిల్వచేసుకోవద్దని వినియోగదారులకు పౌర సరఫరాల శాఖ కమిషనర్ సూచించారు.


# డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్

**నేడు జైలు నుంచి విడుదల అయ్యే ఛాన్స్**

హైదరాబాద్,ఏప్రిల్28: మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు పోలీసులు. వారిలో పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, వ్యాపారవేత్త నమిత్ శర్మ ఉన్నారు. రోహిత్ రెడ్డి తరపున మాత్రమే న్యాయవాదులు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ మంజూరు కావడంతో బుధవారం చంచల్‌గూడ జైలు నుంచి రోహిత్ రెడ్డి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి 14న మొయినాబాద్ ఫాంహౌస్‌లో దాడులు చేసిన పోలీసులు.. కొకైన్, లిక్కర్ బాటిళ్లు, స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న 11 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. వారిలో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది.




## ఎడిటోరియల్



రాజధాని అమరావతికి ఇప్పటికే 32వేల ఎకరాలు సేకరించారు. మరో దశలో భూసేకరణకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు సరైన పరిహారం దక్కలేదు. ప్లాట్లు కూడా దక్కలేదు. కౌలు కూడా అరకొరగా అందచేస్తున్నారు. అయినా రైతులు రాజధాని కోసం సర్వస్వం త్యాగం చేశారు. మరిన్ని భూములు సేకరించే ప్రయత్నంలో కొంత వ్యతిరేకత తప్పడం లేదు. మూడు పంటలు పండే, కృష్ణా పరివాహక భూములు ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. రైతులకు మంచి ధరలు ఇచ్చి కొనడంలో కూడా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. గతంలో ఇచ్చిన భూముల రైతులకు పెద్దగా దక్కింది కూడా లేదు. ఇప్పుడది చాలదన్నట్టు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు ఒఆర్ఆర్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్‌టిఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకూ కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పారు. దీంతో ఇప్పటికే మూడుసార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలిపారు. మరోమారు భూసేకరణ పిడుగు పడడంతో వారు ఆందోళనలో ఉన్నారు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరికాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్‌ఎఐ) డిపిఆర్ కూడా సిద్ధం చేసి, ముందుకు పోతుండడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమే. వారికి భూమికి భూమి ఇచ్చివుంటే సమస్యలు వచ్చి ఉండేవి కావు. రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడం సరైన పద్ధతికాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన

## భూసేకరణలతో రైతుల గుండెల్లో రైళ్లు !

రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూ యజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులిలా వుండగానే ఏలినవారు రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు అదురుతున్నాయి. అదేపనిగా వేల ఎకరాలు సేకరించడం వెనక రియల్ మోసం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తొలుత రాజధాని కోసం ప్రతిపాదించిన భూమితో సరిపెట్టుకోకుండా మరోమారు భూసేకరణకు దిగారు. ఇప్పుడు ఓఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన పక్రియ అమరావతి ఔటర్‌రింగు రోడ్డు ప్రతిపాదిత గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజస మైనది. నయాయబద్ధమైనది కూడా. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించలేదు. ఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యా యని, నీటి ఒత్తిడి కూడా ఎన్‌టిఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్అండ్‌బి, జలవనరులు, ఎన్‌హెచ్‌ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది.

# రామరాజ్యం అంటే ఏమిటి?

## నేటి రాజకీయాల్లో అది సాధ్యమేనా?

**శ్రీరాముడు కేవలం ఒక రాజు కాదు ఆయన ఒక సంస్థ, ఒక సిద్ధాంతం, ఒక జీవన విధానం. "ఆత్మానం మానుషం మన్యే" అని తనను తాను మానవుడిగా భావించిన రాముడు, తన ప్రవర్తన ద్వారా నాయకుడు ఎలా ఉండాలో నిరూపించాడు. అయోధ్యలో సింహాసనంపై కూర్చునే అర్హత పొందిన క్షణంలోనే, తండ్రి మాటకు గౌరవమిస్తూ పదునాలుగు సంవత్సరాలు వనవాసం స్వీకరించాడు. అధికారాన్ని కాదని, ధర్మాన్ని ఆదరించిన ఆ నిర్ణయం నేటి నాయకులకు ఒక గట్టి గుణపాఠం.నేడు మన దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ, అధికారం చేజిక్కించుకోవడానికి నేతలు ఏమైనా చేయడానికి సిద్ధపడుతున్నారు.**



ఎన్నికల వాగ్దానాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రజా సేవ అనేది కేవలం ఒక నినాదంగా మిగిలిపోతోంది. ఇలాంటి వైపరీత్యాల మధ్య, రాముడి జీవితం మళ్ళీ మళ్ళీ చదవాల్సిన పాఠం అవుతుంది. ఒక నాయకుడు తన మాట మీద నిలబడాలి (సత్యవాక్పరిపాలన), తన వ్యక్తిగత ఆశల కంటే వ్యవస్థ ప్రయోజనాలకే పెద్దపీట వేయాలి. రాముడు రాజ్యాన్ని తృణప్రాయంగా వదిలేసిన తీరు, అధికారం పట్ల ఆయనకున్న అంటీముట్టని వైఖరిని చాటిచెబుతుంది.రామాయణంలో అత్యంత శక్తివంతమైన నాయకత్వ సందేశం ఏమిటంటే పాలకుడు తన వ్యక్తిగత సుఖాన్ని ప్రజా శ్రేయస్సుకు బలి ఇవ్వాలి. సీతాదేవిని అడవిలో విడిచిపెట్టిన సమయంలో రాముడు అనుభవించిన వేదన అతీతమైనది. ఒక భర్తగా ఆయన హృదయం తల్లడిల్లింది. కానీ ప్రజల మాటలను, సమాజ ధర్మాన్ని పాటించాల్సిన రాజ బాధ్యత ముందు తన ప్రేమను కూడా పక్కన పెట్టాడు. దీనిని నేటి కాలపు వ్యక్తిగత కోణంలో చూస్తే కఠినంగా అనిపించవచ్చు, కానీ ఒక పాలకుడు నిష్పక్షపాతంగా ఉండాలని చెప్పడానికి ఇదొక పరాకాష్ట.ఇది కేవలం వ్యక్తిగత త్యాగం కాదు ఇది రాజ్యం అనేది వ్యక్తిగత సొత్తు కాదు, అది ప్రజల అమానతు అనే తాత్వికతకు ప్రతీక. నేటి ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ప్రజలది, ప్రజల చేత, ప్రజల కోసం అనే అబ్రహం లింకన్ సూత్రానికీ, రాముని పాలన తత్వానికీ వేల సంవత్సరాల అంతరం ఉన్నా, ఆత్మలో ఒకే ఒక్క సత్యం ఉంది పాలకుడు సేవకుడే కానీ, శాసకుడు కాదు. ప్రజల అభిప్రాయాలకు విలువ ఇవ్వడం, విమర్శలను స్వీకరించడం అనేవి ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటివి. రాముడు సామాన్యుడి విమర్శను కూడా గౌరవించి రాజధర్మాన్ని పాటించాడు.నాయకత్వం అనేది పాలకుడిలో మాత్రమే ఉండదు అది బృందంలో ప్రతి సభ్యుడిలోనూ ఉండాలి. హనుమంతుడు ఈ సత్యానికి ఉత్తమ ఉదాహరణ. ఆయన బలవంతుడు, జ్ఞానవంతుడు, పరాక్రమవంతుడు. అయినప్పటికీ తన శక్తిని రాముని సేవకే వినియోగించాడు. సముద్రాన్ని దాటి, లంకలో ప్రవేశించి, సీతాదేవిని కనుగొని, అశోకవనాన్ని ధ్వంసం చేసి తిరిగి వచ్చిన హనుమంతుడు ఇది కేవలం శారీరక సాహసం కాదు, ఇది సంస్థాగత నిబద్ధత. ఒక కార్య సాధకుడు ఎలా ఉండాలో హనుమ నిరూపించాడు.నేటి ప్రభుత్వ యంత్రాంగంలో, అధికారుల్లో, మంత్రులలో ఇదే హనుమంతుని స్ఫూర్తి కావాలి. తమ పదవిని, తమ శక్తిని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, ప్రజా సేవకే వినియోగించడం ఇదే నేటి సమాజపు అత్యవసర అవసరం. హనుమంతుడు నా శక్తి నాది అని ఎప్పుడూ అహంకరించలేదు నా శక్తి రాముని కార్యానికి అంకితం అని నిశ్చయించుకున్నాడు. ప్రతి ప్రభుత్వ సేవకుడూ, ప్రతి ఉద్యోగి తన విధిని ఇలాగే భావించినప్పుడు వ్యవస్థలు బలోపేతం అవుతాయి.

ఒక నాయకుడు తన కింద ఉన్న వారిని ఎలా గుర్తించాలి, ఎలా ప్రోత్సహించాలి అనేదానికి రాముడు హనుమంతుడిని కౌగిలించుకున్న ఘట్టం ఒక గొప్ప పాఠం.

సత్యం వదలకూడదు, ధర్మం వీడకూడదు అనే

**రామాయణంలో అత్యంత తక్కువగా చర్చించబడే కానీ అత్యంత ముఖ్యమైన పాత్ర విభీషణుడు. లంకేశ్వరుడైన రావణుని తమ్ముడిగా జన్మించిన విభీషణుడు, రావణుని అన్యాయమైన పాలనకు వ్యతిరేకంగా నిలబడ్డాడు. అన్నగారు, అధికారం, వైభవం అన్నీ వదిలిపెట్టి, ధర్మపక్షాన నిలిచాడు. ఈ విషయంలో రావణుడు విభీషణుని అవమానపరిచినా, పరిహసించినా అతను వంగలేదు. ఇది ఒక నాయకుడికి ఉండాల్సిన నైతిక ధైర్యం.**

నిబద్ధత విభీషణుని గొప్పతనం. నేటి రాజకీయ వ్యవస్థలో, తమ పార్టీ అనైతిక పనులు చేసినా మాట్లాడలేక చప్పుడు చేయలేక ఉండే నాయకులకు విభీషణుడు ఒక దర్పణం. ఒక తప్పు జరుగుతున్నప్పుడు దాన్ని ఎత్తిచూపడం, వ్యతిరేకించడం నాయకత్వ లక్షణం. ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే పాలక పక్షంలోనూ అంతరాత్మ ఉండాలి. కేవలం పదవుల కోసం తప్పుకు వంత పాడటం కాకుండా, సత్యానికి నిలబడడానికి ధైర్యం కావాలి. ఆ ధైర్యమే నేటి పాలకులకు అత్యంత ఆవశ్యకమైన గుణం.రావణుని విషయంలో రామాయణం ఒక కఠినమైన పాఠం చెప్తోంది అపారమైన శక్తి, విద్య, సంపద ఉన్నప్పటికీ అహంకారం ముందు అన్నీ వ్యర్థమే. రావణుడు పండితుడు, శివభక్తుడు, మహా యోధుడు. కానీ తన అహంకారం, తన స్వార్థం, తన అదుపులేని కోరికలు అతన్ని సర్వనాశనానికి దారి తీశాయి. తన మంత్రుల హితవచనాలను, విభీషణుని హెచ్చరికలను చెవిన పెట్టని రావణుడు చివరికి తన రాజ్యాన్నే కాదు, తన జీవితాన్నీ పోగొట్టుకున్నాడు.ఇది నేటి పాలకులకు అత్యంత ఆవశ్యకమైన హెచ్చరిక. అధికారం తలకెక్కిన నాయకుడు, విమర్శలను సహించలేని పాలకుడు, తమ లోపాలను చూసుకోలేని నేత వీరందరూ ఒక రకంగా రావణుని బాటలో నడిచే వారే. ప్రజాస్వామ్యంలో ప్రతి ఐదేళ్ళకూ ఒక పరీక్ష ఉంటుంది ఆ పరీక్ష పేరు ఎన్నికలు. అహంకారంతో పాలించిన నాయకుల తలలు ఆ పరీక్షలో వాల్తాయి చరిత్ర ఇది పదేపదే నిరూపించింది. జ్ఞానం ఉంటే సరిపోదు, దానికి వినయం తోడవాలి. శక్తి ఉంటే సరిపోదు, దానికి విచక్షణ ఉండాలి.రామాయణంలో అత్యంత విస్మరించబడిన నాయకత్వ పాఠం భరతుని పాత్రలో దాగి ఉంది. తల్లి కైకేయి కుట్ర వల్ల తారుమారైన పరిస్థితులలో భరతుడికి రాజ్యం దక్కింది. కానీ ఆ సింహాసనంపై కూర్చోవడానికి ఆయన నిరాకరించాడు. రాముని పాదుకలను సింహాసనంపై ఉంచి, వాటి తరఫున ఒక ప్రతినిధిగా రాజ్య పాలన చేశాడు. ఇది అపూర్వమైన వినయం, నిస్వార్థత, మరియు ధర్మనిష్ఠ.ఈ కాలంలో నేనే రాజుని, నేనే సర్వస్వం అని అహంకరించే నేతల మధ్య భరతుని వినయం ఒక వేదవాక్కు. అధికారం వచ్చినప్పుడు దాన్ని విలాసంగా కాకుండా బాధ్యతగా భావించడం, అది తమ హక్కు కాదు ప్రజలు ఇచ్చిన ఒక ఆదేశం అని గుర్తించడం ఇది భరతుడు నేర్పిన నాయకత్వ పాఠం. పదవి కోసం పాకులాడే నేటి రాజకీయాల్లో, పదవిని త్యాగం చేయడం అనేది ఒక మహోన్నతమైన ఆదర్శం.రామరాజ్యం అనే భావన భారతదేశంలో నేటికీ ఆదర్శ పాలనకు సంకేతంగా వ్యవహరిస్తోంది. రామరాజ్యంలో ప్రజలెవ్వరూ అకాల మరణానికి గురి కాలేదు, వ్యాధులు లేవు, దారిద్ర్యం లేదు, అన్యాయం లేదు అని వాల్మీకి వర్ణించాడు. ఇది కేవలం ఒక కల్పనా? కాదు ఇది ఒక నిర్దిష్టమైన లక్ష్యం, ఒక దిశ. ప్రజల కష్టాలను గుర్తించి, వాటిని పరిష్కరించే ఒక సుపరిపాలన వ్యవస్థకు రామరాజ్యం ఒక నమూనా.ఆధునిక సంక్షేమ రాజ్యం (ఔవశ్రీఋతీవ క్ష్ఫ్వ) భావన, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ాణ+) ఇవన్నీ రామరాజ్యపు భావనకు ఆధునిక రూపాలే. ప్రజలకు సురక్షితత, ఆరోగ్యం, విద్య, న్యాయం అందించడమే పాలకుని ప్రాథమిక కర్తవ్యం ఇది రామాయణం చెప్పిన నిత్య సత్యం, ఇది నేటి రాజ్యాంగం కూడా ఆకాంక్షించే సత్యం. పాలనలో పారదర్శకత, బాధ్యతాయుత ప్రవర్తన ఉన్నప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది.రామాయణం కేవలం ఒక మత గ్రంథం మాత్రమే కాదు అది ఒక నాయకత్వ విశ్వకోశం. శ్రీరాముని ధర్మనిరతి, హనుమంతుని నిబద్ధత, విభీషణుని సత్యసంధత, భరతుని వినయం ఈ నాలుగు లక్షణాలు ఒక నాయకుడిలో మేళవిస్తే ఆ దేశం లేదా ఆ వ్యవస్థ రామరాజ్యమే అవుతుంది. నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం సాంకేతికతలో మాత్రమే లేదు, అది విలువలతో కూడిన నాయకత్వంలో ఉంది.

**నేటి మన పాలకులు గ్రామ సర్పంచ్ నుండి, జిల్లా కలెక్టర్ నుండి, రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు, దేశ ప్రధాని వరకు ప్రతిఒక్కరూ రామాయణం అందించిన ఈ విలువలను అధ్యయనం చేయాలి. కానీ పఠనం మాత్రమే సరిపోదు ఆ విలువలను ఆచరణలో పెట్టాలి. అధికారం అనేది కేవలం ఒక హోదా కాదు, అది ఒక పరీక్ష. ఆ పరీక్షలో ఉత్తీర్ణత అనేది ప్రజల చిరునవ్వులలో, వారి సంతోషంలో, వారి జీవన ప్రమాణాల్లో ఉంటుంది తప్ప, నాయకుల వ్యక్తిగత సంపదలో కాదు.వేల సంవత్సరాల క్రితం వాల్మీకి రాసిన అక్షరాలు నేటికీ జీవం పోసుకుంటున్నాయంటే అందులో ఒక శాశ్వత సత్యం దాగి ఉంది. ఆ సత్యాన్ని గ్రహించి, ప్రజా సేవకు పునరంకితం కావడమే నేటి నాయకత్వానికి నిజమైన పునాది. "ధర్మో రక్షతి రక్షితః" ధర్మాన్ని మనం కాపాడితే, ఆ ధర్మమే మనల్ని, మన సమాజాన్ని కాపాడుతుంది. ఈ ఒక్క సూక్తిని పాటిస్తే రామాయణం సారాంశం అర్థమైనట్టే, సరైన నాయకత్వం సిద్ధించినట్టే.**




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


## సిక్కిం ఆవిర్భావ దినోత్సవం

### పిల్లలతో కలసి ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని



న్యూఢిల్లీ: నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరై.. రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఆ రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు. అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ ఇచ్చిందని మోదీ పేర్కొన్నారు. కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు. సిక్కింలో రహదారుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.

## ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీ

### 14మంది మహిళల దుర్మరణం

జకార్తాన్యూఢిల్లీ,ఏప్రిల్28 : ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 14 మంది మృతిచెందగా, 84 మంది గాయపడ్డారు. దేశ రాజధాని జకార్తా శివారులో ఉన్న బెకాసి వద్ద ఈ ప్రమాదం జరిగింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని తొలగించే ప్రయత్నం జరుగుతుందని రైల్వే అధికారులు చెప్పారు. ఓ కమ్యూటర్ ట్రైన్‌తో పాటు లాంగ్ డిస్టాన్స్ రైలు సోమవారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 14కు చేరుకున్నట్లు ఇండోనేషియా రైల్వే శాఖ అధికారులు తెలిపారు. గాలింపు పక్రియ ముగిసినట్లు రెస్క్యూ ఏజెన్సీ అధికారులు తెలిపారు. రైల్వే బోగీలు నుజ్జు నుజ్జు అయ్యాయని, వాటిల్లో చిక్కుకున్న వారిని తొలగించడం పెద్ద సమస్యగా మారిందన్నారు. రైలుకు చెందిన మహిళా బోగీ దెబ్బతిన్నదని, బాధితుల్లో అందరూ మహిళలే ఉన్నట్లు అధికారులు తెలిపారు. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు ఇనుపకడ్డీలను గ్రైండర్లతో కట్ చేశారు. స్థానికంగా తిరిగే లోకల్ కమ్యూటర్ రైలు తొలుత ఓ ట్యాక్సీ ఢీకొన్నదని, ఆ తర్వాత అది మళ్లీ దూరం వెళ్లే మరో రైలును ఢీకొన్నట్లు బాబీ తెలిపారు.

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి :జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 28:** జిల్లాలో నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి లోపాలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు కచ్చితంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 3వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 1078 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానుండగా, ఇందుకోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగరేణి ఉమెన్స్ కళాశాల, శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల, నవభారత్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు . అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, భద్రతా తనిఖీల దృష్ట్యా అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు పైన తప్పనిసరిగా ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకోవాలని, అదనంగా మరో ఫోటోతో పాటు తాజా ఫోటో ఉన్న గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పర్సులు, వాచీలు, బెల్టు, చైన్లు, ఇయర్ రింగ్స్, బ్యాంగిల్స్, రింగులు వంటి వస్తువులు అనుమతించబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు.పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163(బి) అమలు చేయాలని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణా మరియు పరీక్ష అనంతరం జవాబు పత్రాల భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. పరీక్షా రోజున విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైనదని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ సీఐ సతీష్, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, నీట్ పరీక్ష ఇంచార్జ్ ప్రసాద్, పరీక్షా కేంద్రాల సూపర్డెంట్లు, తాసిల్దారులు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, విద్యుత్ శాఖ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను భువనగిరి వివేరా హోటల్లో కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 28(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నుండి వరంగల్ వెళ్తున్న ఎమ్మార్పియస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని భువనగిరి మున్సిపాలిటీలోని వివేరా హోటల్ వద్ద అత్యంత ప్రాధాన్యత గల అంశంపై కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డీఆర్డీఓ నాగిరెడ్డి

**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను పనిప్రదేశానికీ వెళ్లి పరిశీలించిన డీఆర్డీఓ టి నాగిరెడ్డి.వారు ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడుతూ పని ప్రదేశంలో నీడ, మంచినీరు, ప్రథమ చికిత్స పెట్టె పని ప్రదేశంలో సమకురుస్తున్నారా అని ఉపాధి హామీ కార్మికులను అడిగి తెలుసుకున్నారు. సమకురుస్తున్నారు అని ఉపాధి హామీ కార్మికులు తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఎండలు ఏక్కువగా ఉన్నందున కార్మికులు ఉదయం త్వరగా వచ్చి పనులు చేసి ఎండకాక ముందె పనులు ముగించుకునీ ఎండదెబ్బ తగలకుండా వెళ్ళాలని అన్నారు. వీరివెంటా ఏపీఓ రమేష్, టీఏ యాదిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, ఏఫ్ఏ శ్రీనివాస్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.



# ఆకాల వర్షానికి తడిసిన ధాన్యం

- ధాన్యం రైతులకు తిప్పలు
- రైస్ మిల్లుల్లో దిగుమతులు కాక లారీలు రాక రైతుల గోస
- ఆకాల వానకు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లు
- తరుగుదల ఏలాంటి షరతులు లేకుండా ధాన్యం

దిగుమతులు చేసుకునేలా ప్రభుత్వం చూడాలి



**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు సాయంత్రం కురిసిన ఆకాల వడగండ్ల వర్షానికి ఐకేపీ, పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి. వర్షంనీటికి కొట్టుకుపోయిన వడ్లు. చాల ఇబ్బందులు పడిన రైతులు.మండలంలోని గ్రామాల్లో వడగండ్లు, వర్షానికి ఆరబెట్టినా వడ్లు, తూకం వేసిన బస్తాలు ఈదుగాలులతో కూడిన వడగండ్ల వర్షానికి తడిసిపోయి ఇబ్బందులు పడుతున్న రైతులు.పల్లెపహాడ్ గ్రామంలో గజ్జెల్లి ఎల్లయ్య తండ్రి ఐక్కయ్య ఏకాదటిగా కురిసిన వడగాండ్ల వాన వల్ల అనేక మంది రైతులది ధాన్యం తడిసి ముద్దాయ్యాయి. బండ మీద ఐకేపీ సెంటర్లో వరద నీటిలో ధాన్యం కొట్టుకుపోవడం వలన నష్టపోయినారు. మండల పరిధిలో ఐకేపీ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల్లో ఈదుగాలులతో కూడిన ఆకాల వడగండ్ల వర్షానికి రైతులకు భారీగా నష్టం కలిగిందని నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రైతు లందరు కోరుచున్నారు.ఐకేపీ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసినందున తడిసిన ధాన్యాన్ని మ్యాచర్ చూడకుండా ఖరీదు చేయాలని కోరుకుంటున్నామని మండలంలో ఈదుగాలులతో కూడిన ఆకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**ఆత్మకూరు ఎం,ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మద్ది నర్సింహారెడ్డి గార్డెన్లో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 9వ వార్షికోత్సవ మహాసభ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏరియా ఆస్పత్రి నుంచి మద్ది నర్సింహారెడ్డి గార్డెన్ వరకు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు ఆడపిల్లను అమ్మను కాపాడుకుందాం అనే నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు . వార్షికోత్సవ మహాసభకి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి చెన్న కిష్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. లక్ష్మయ్య అధ్యక్షత వహించారు . జ్యోతి ప్రజ్వలన చేసి 9వ వార్షికోత్సవ మహాసభను ప్రారంభించారు . సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు జిల్లా అధ్యక్షులు కిష్టయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వము 428 జీవో 30వేల మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వంలో 428 జీవోను 429గా మార్చి ట్రైనింగ్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ అయినా ఆర్ఎంపీలను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో 24 గంటల పాటు వైద్యం అందిస్తున్న మమ్మల్ని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వేధిస్తున్నారని వాపోయారు.తక్షణమే ఆర్ఎంపీలకు పీఎంపీలకు రాష్ట్ర ప్రభుత్వం చేత గుర్తింపు కార్డులు అందజేయాలని మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వేధింపులు ఆపాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు . మీ యొక్క సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి తొందర్లోనే మీకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా కృషి చేస్తానని మరియు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వినిపించేందుకు ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ నేతి రాజేశ్వరరావు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పోనుగోటి హనుమంతరావు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రాజు,జిల్లా గౌరవ అధ్యక్షులు కాటేపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్,జిల్లా కోశాధికారి రాంచందర్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రొయ్యల శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్,జిల్లా గౌరవ సలహాదారులు నల్లమాస విశ్వనాథం,రాష్ట్ర ఈ సి మెంబర్ మురహరి,జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య,తదితరులు పాల్గొన్నారు.


# కూకట్‌పల్లిలో 'సాఫ్ట్ మీడియా అకాడమీ' పేరుతో విద్యార్థులకు మోసం

### ఎండీ పుష్పారెడ్డిపై తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ ఫిర్యాదు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** విముక్త చిరుతల కచ్చి పార్టీ అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్, తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ, కూకట్‌పల్లిలో 'సాఫ్ట్ మీడియా అకాడమీ' పేరుతో నిర్వహిస్తున్న సంస్థ విద్యార్థుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేసి, సంవత్సరాలు గడుస్తున్నా పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. దీనిపై ప్రశ్నించిన విద్యార్థులపై యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తూ, అసభ్య పదజాలంతో, కులం పేరుతో దూషిస్తూ "మీకు దిక్కున్న చోట చెప్పుకోండి" అని బెదిరింపులకు దిగుతున్నట్లు విద్యార్థులు వాపోతున్నారని వారు పేర్కొన్నారు. బాధ్యత మరిచి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న మేనేజింగ్ డైరెక్టర్ పుష్పారెడ్డి, 'సాఫ్ట్ మీడియా అకాడమీ'పై తగిన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధిత విద్యార్థులు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి, విద్యార్థులకు న్యాయం చేసి, ఇలాంటి మోసపూరిత సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని విముక్త చిరుతల కచ్చి పార్టీ డిమాండ్ చేస్తున్నాయి.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# కన్నులపండుగగా వాసవీ మాత శివుడికి అభిషేకం





**ఆత్మకూరు ఎం ,ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్):** బోడుప్పల్ పరిధిలో రా చెరువు చుట్టూ ఉన్నా సుమారుగా 10 కాలనీల ప్రాంతంలో వాసవి నగర్ చౌరస్తా వద్ద శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శివాలయం నిర్మాణం కోసం స్థలదాత మాజీకార్పొరేటర్ సామాజిక సహృదయులు పొద్దుటూరి శోభారాణి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో గుడి నిర్మించే స్థలంలో వాసవి మాత జయంతిని పురస్కరించుకొని స్థలదాత దంపతుల సమక్షంలో గురువు విఠల శర్మా మరియు వారి శిష్య బృందంచే హోమం వాసవి మాత శివుడికి అభిషేకం కన్నుల పండుగలా జరిగింది. 100 మంది మహిళలచే కుంకుమ పూజ,102 మంది కన్యా బాలికలకు పూజా కార్యక్రమం కోసం శోభారాణి వెంకటేష్ గుప్తా 130 మంది అమ్మాయిలకు నూతన వస్త్రాలు మరియు ప్రతీ అమ్మాయికి కానుకలు కూడా అందించి చిన్నారులను ఆనంద పరిచారు. డాన్స్ టీచర్ లక్ష్మిసతీష్ ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమం అత్యంత శోభయమానంగా నాట్య ప్రదర్శన చేసి భక్తులను అలారింప చేసి తీవ్రమైన ఎండను సైతం మరిపించారు. చిన్నారులను టీచర్ను ఘనంగా సన్మానిశీచుకున్నారు.ఆలయ నిర్మాణ కమిటీ ఆహ్వానం మేరకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ గుడి స్థల పరిశీలన అనంతరం జయంతి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించి సంతోషం వ్యకం చేస్తూ స్థలదాతను అభినదించారు.స్థానిక ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి మరియు మేడ్చెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రస్ యాదవ్ మాజీ మేయర్ అజయ్ కుమార్ వారి సంతోషం సందేశం ద్వారా పంపియున్నారు.మాజీ జడ్పీటీసీ బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి జయంతి ఉత్సవాలను తిలకించి ఆనందం వ్యక్తం చేసారు. ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు దర్శంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.స్థానిక కార్పొరేటర్లు,నాయకులు,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వా సుజాత,ఐవీఎఫ్ ఇండియా వర్కంగ్ ప్రసిడెంట్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పాల శ్రీనివాస్ గుప్తా,ఆర్యవైశ్య సంఘము పెద్దలు వైశ్య కార్పొరేషన్ పెద్దలు పాల్గొని జయంతి ఉత్సవాలు గుడి నిర్మాణం గురించి తెలుసుకొని శోభారాణి వెంకటేష్ గుప్తా దంపతులకు శుభాకాంక్షలు తెలియచేశారు.పగలు అన్న ప్రసాదం కార్యక్రమంలో 1500 మంది దాక ప్రసాదం స్వేకరించారు. సాయంత్రం 6 గంటలకు శోభా యాత్ర.ఎస్ఎస్ఎస్ గార్డెన్ నుండి ఎంతో దేదివ్యమానంగా రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో డిజే సౌండ్ సిస్టమ్తో వంద లాది భక్తులు వాసవిమాత ఊరేగింపులో నృత్యం చేస్తూ తమ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఊరేగింపులో సైతం భక్తులకు ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని మజ్జిగ మంచినీరు అందించి పురవీదుల గుండా అంబేద్కర్ చౌరస్తా ఎన్టీఆర్ స్టాచ్ నుండి అంజనేయ స్వామి ఆలయం వరకు ఊరేగింపు చేసి రాత్రి పది గంటలకు అందరి ఆనందాల మధ్య అమ్మవారి జయంతి ఉత్సవం ముగించారు. ఈ సందర్భంగా శోభారాణి వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ మా పిలుపు మేరకు ఆలయ నిర్మాణ కమిటీ ఆహ్వానాన్ని పురస్కరించుకొని జయంతి ఉత్సవాలు,హోమం, వివిధ పూజా కార్యక్రమాలు దిగ్విజయం చేసిన ప్రతీ ఒక్కరికి వివిధ కాలనీల ప్రజలకు,వైశ్య సంఘము పెద్దలకు,వాసవి క్లబ్ మెంబెర్స్ కి,బోడుప్పల్లోని నాయకులకు,మిత్రులకు, శ్రేయోభిలాషులకు,ఆలయ నిర్మాణ కమిటీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.





# ఉత్తమ విద్యార్థినిగా కొమ్మరాజుల శ్రీవాణికీ ఘన సన్మానం

**ఆత్మకూరు ఎం,ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ డా. అంపటి శ్రీనివాస్ అధ్యక్షతన ఫార్మా సంకల్ప్ 2026 జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. టీ వి నారాయణ పాల్గొనీ ఉపన్యసించారు.ఈ సందర్భంగా అవార్డుల ప్రదానోత్సవం జరిగినది. ఉత్తమ విద్యార్థినిగా యూనిటీ కళాశాల విద్యార్థిని కుమారి కొమ్మరాజుల శ్రీవాణి మరియు ఉత్తమ అచీవర్ గా అమర్నాథ్ రెడ్డి ఎంపికైనందున కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి అభినందించారు. ఉత్తమ ప్రిన్సిపల్ గా మహారాష్ట్రకు చెందిన డా. నితిన్,ఉత్తమ ఉపాధ్యాయినిగా వరంగల్ కు చెందిన డా. ప్రతిమ,ఉత్తమ అడ్మినిస్ట్రేటర్ గా కొత్తగూడెంకు చెందిన డా. హరి,ఉత్తమ యువ ఉపాధ్యాయినిగా కుమారి జరీనా, ఉత్తమ ఫార్మసీ మహిళగా హైదరాబాద్ కు చెందిన డా.మునిజ, ఉత్తమ రీసెర్చర్ గా హైదరాబాద్ కు చెందిన డా. హరి కిరణ్ ఎంపికైనారు.ఈ కార్యక్రమంలో డా. రఘునందన్, డా. ఆదేపు రమేష్, సతీష్ కుమార్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రిన్సిపాల్లు,టీచింగ్ ఫాకల్టీ సుమారు 600 వరకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి.జి కళాశాల ప్రిన్సిపల్ డా. సరిత,ఇస్మాయిల్,రాజీవ్,అనిత, అమూల్య, పారిజాత,నాగరాజు, అహ్మద్,మౌనిక,శ్వేత,సుజాత, సునీత,సురేష్, రవి పాల్గొన్నారు.

# వడగండ్ల వలన రాలిన వడ్లు





**ఆత్మకూరు ఎం, ఏప్రిల్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామం మంగళవారం రోజు సాయంత్రం కురిసిన ఈదుగాలులతో కూడిన ఆకాల వడగండ్ల వర్షానికి బూడిద మల్లయ్యకు చెందిన 2 ఎకరాల పొలంలోని కోతకు వచ్చిన వరిచేనులోని వడ్లు రాలిపోయాయని రైతు బూడిద మల్లయ్య ఆవేదనను వ్యక్తం చేశారు.ప్రభుత్వం అధికారులు ఆదుకోవాలని కోరుతున్నారు.

# విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

## పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని బిఆర్ఎస్వి డిమాండ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో ఫీజుల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్వి పోస్టు కార్డు ఉద్యమం మంగళవారం నిర్వహించారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాల వివిధ శాఖల్లో విద్యార్థులను కలసి, పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం పై పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించబడింది. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని బిఆర్ఎస్వి డిమాండ్ చేశారు. ఈ పోరుబాట కార్యక్రమానికి విద్యార్థులు పోరాటానికి మద్దతు పలికారు. ఇందులో బిఆర్ఎస్వి నాయకులు అఖిల్, రాజు యాదవ్, ప్రవీణ్ నాయక్, రవి కిరణ్, జై కృష్ణ, స్టాలిన్, దయాకర్, హరీష్, సాయి గౌడ్, చింటూ పాల్గొన్నారు.

# కిడ్నీ వైఫల్యానికి యశోద ఆసుపత్రిలో విజయవంతమైన చికిత్స

## కిడ్నీ వ్యాధిగ్రస్తులకు "రీనల్ బయాప్సీ " తో మెరుగైన చికిత్స ..డాక్టర్ చేతన్ వీరమనేని

**చౌటుప్పల్, ఏప్రిల్ 28, క్రైమ్ మిర్రర్ :** ఇటీవల వేగంగా పెరుగుతున్న కిడ్నీ వైఫల్యానికి మలక్పేట్ యశోద ఆసుపత్రిలో విజయవంతమైన చికిత్స అందించబడుతుందని నెఫ్రాలజిస్ట్ డాక్టర్ చేతన్ వీరమనేని తెలిపారు. మంగళవారం పట్టణ పరిధిలోని 9 హెచ్ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కిడ్నీ వైఫల్యాన్ని సమయానికి గుర్తించి చికిత్స చేయకపోతే శాశ్వత కిడ్నీ నష్టం కలిగి డయాలసిస్ లేదా ట్రాన్స్ప్లాంట్ అవసరము అవుతుందని తెలిపారు. ఈ వ్యాధితో బాధపడుతున్న రోగుల్లో శరీరం మొత్తం వాపు, మూత్రం తగ్గటం,అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఖచ్చితమైన కారణాలు తెలుసుకోవడానికి "రీనల్ బయాప్సి "వంటి పరీక్షలు చాలా ముఖ్యమైనవని ఇటువంటి సదుపాయం మలక్పేట్ యశోద ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇటీవల నల్గొండ జిల్లా, గుర్రంపోడు గ్రామానికి చెందిన సుమారు 40 సంవత్సరాల ఓ మహిళ 15 రోజులుగా శరీరం మొత్తం వాపు,మూత్రం తగ్గడం సమస్యలతో ఆస్పత్రికి రావడం జరిగిందని, ఆమెకు పరీక్షల్లో కిడ్నీ పని తీరు తగ్గడం, అధిక ప్రోటీన్ లాస్ అని గుర్తించడం జరిగిందన్నారు. ఈ మహిళకు సరైన సమయంలో వైద్య పరీక్షలు చేసి సమస్యను గుర్తించిన మలక్పేట యశోద వైద్య బృందం సకాలంలో అల్ట్రా సౌండ్ మార్గదర్శకత్వంలో రీనల్ బయాప్సీ,హిస్టోపాథాలజీ, ఇమ్యునో ఫ్లోరోసిస్ వంటి సరైన పరీక్షలు చేసి కిడ్నీ ఫెయిల్యూర్ నిర్ధారణ,అవసరమైన చికిత్సలు, పర్యవేక్షణ,కిడ్నీ పనితీరు మెరుగుపడేలా వైద్య నిర్వాహన చేసి రోగి ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలిపారు. డిశ్చార్జ్ సమయానికి స్థిరసితి కలిగి ఎటువంటి సమస్యలు లేవని రోగిని స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ చేయడం జరిగింది అని తెలిపారు. " రాపిడ్ రీనల్ ఫెయిల్యూర్" చాలా ప్రమాదకర పరిస్థితి అని సమయానికి రీనల్ బయాప్సీ ద్వారా కారణాన్ని గుర్తించి సరైన చికిత్స ఇవ్వడం అత్యంత ముఖ్యమన్నారు. ప్రాణాపాయకర వ్యాధిని ముందుగానే గుర్తించడం "రీనల్ బయాప్సీ" ప్రాముఖ్యతని తెలిపారు." రియల్ టైం అల్ట్రా సౌండ్ గైడెడ్ రీనల్ బయాప్సీ" వంటి ఆధునిక పరీక్షలు మలక్పేట



యశోద ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్టు వివరించారు. ముందస్తు నిర్ధారణతో మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. వేగంగా ప్రగతి చెందె కిడ్నీ వ్యాధిని సమయానికి గుర్తించి సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా క్లిష్టమైన మరియు అత్యవసర పరిస్థితులను కూడా నిపుణుల సమన్వయంతో విజయవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని ఆస్పత్రి నిరూపించిందన్నారు. రీనల్ బయాప్సీ వంటి ఆధునిక పరీక్షలు, క్రిటికల్ కేర్ సదుపాయాలు, అనుభవాజ్ఞులైన నెఫ్రాలజిస్టుల బృందం ఈ విజయానికి కీలకంగా నిలిచాయని తెలిపారు. అనంతరం శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ... అత్యాధునిక సాంకేతికత నిపుణుల వైద్య బృందం, రోగి- కేంద్రీత వైద్య విధానాలతో క్లిష్ట కిడ్నీ వ్యాధులను కూడా సమర్థవంతంగా చికిత్స చేయగల సామర్థ్యం తమ మలక్పేట్ యశోద ఆసుపత్రికి ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉన్నత ప్రమాణాలతో సురక్షితమైన,సమర్థవంతమైన వైద్య సేవలను అందించడంలో కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు.

# బాలానగర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

## 5,000 మందికి పైగా హాజరు, ఆధ్యాత్మికం



**బాలానగర్, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రాంతంలో హిందూ ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆకర్షణీయంగా జరిగింది. బాలానగర్ జై శ్రీరామ్ జాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మహాసభకు దాదాపు 5,000 మంది హిందూ సోదరులు, సోదరీమణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొదటిసారిగా బాలానగర్ వేదికపై ఈ స్థాయిలో హిందూ బంధువులందరూ ఒకే చోట చేరడం విశేషంగా నిలిచింది. ఈ సమ్మేళనం ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించింది. రంగురంగుల సాంస్కృతిక కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించగా, సామూహికంగా నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమానికి భక్తి మాధుర్యాన్ని చేకూర్చింది. పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనాలు సభలో ఉన్నవారిని ఆలోచింపజేస్తూ, భక్తి మార్గంలో నడిచేలా ప్రేరేపించాయి. అలాగే అఖిల భారత గో సేవ ఫౌండేషన్‌కు చెందిన శ్రీ బాలకృష్ణ గురుస్వామి గోసంరక్షణ ప్రాముఖ్యతపై ఇచ్చిన సందేశం ప్రజల్లో చైతన్యాన్ని కలిగించింది. ఈ మేరకు తెలంగాణ ప్రాంత నిర్వాహకులు కాచం రమేష్ సమాజంలో ఐక్యత, సేవాభావం అవసరాన్ని వివరించగా, తెలంగాణ సామాజిక కార్యకర్త రుక్మిదేవి సందేశం మహిళల పాత్ర, సమాజ నిర్మాణంలో వారి బాధ్యతలను స్పష్టంగా చేశారు. మొత్తంగా ఈ హిందూ సమ్మేళనం బాలానగర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు, హిందూ సమాజ ఐక్యతకు బలమైన వేదికగా నిలిచింది. పాల్గొన్నవారు ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్ , కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.

Email ID: crimemirrorts@gmail.com

9393 44 6188

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 29-4-2026


# ఇంధన కొరత... ప్రజల వెత

నియోజకవర్గ వ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ కొరత

ఎక్కడ చూసినా 'నో స్టాక్' బోర్డుల దర్శనం

పోలీసు పహారాలో ఇంధన పంపిణీ

తీవ్ర ఇబ్బందుల్లో వాహనదారులు

అధికారులు అప్రమత్తమై కొరత రాకుండా చూడాలంటున్న ప్రజలు



**క్రైమ్ మిర్రర్ , హుజూర్ నగర్ :** హుజూర్ నగర్ వ్యాప్తంగా గత రెండు రోజులుగా పెట్రోల్,డీజిల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా పెట్రోల్ బంకుల వద్ద కిలోమీటర్ల మేర క్యూలు కనిపిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ కోసం గంటల కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ రద్దీ కారణంగా నియోజకవర్గంలో అన్ని మండలాలలోని ప్రధాన కూడళ్లలో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. మొన్నటి వరకు గ్యాస్ కొరత వేధిస్తే ఆ సమస్య తిరకముందే నేడు పెట్రోల్,డీజిల్ కొరత ప్రజలకు గుదిబండగా మారింది. నియోజకవర్గ వ్యాప్తంగ ప్రైవేటు వాహనాలలో పలు గ్రామాలకు వెళ్లే ఆటోలు డీజిల్ లేక ఊర్లకు వెళ్లలేని పరిస్థితి, దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు వెంటనే సమస్యను పరిస్కరించాలని ప్రజలు కోరుతున్నారు. పలు బంకుల్లో ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలుగా పోలీసులు పరిస్తితులను అదుపులోకి తెస్తున్నారు.నిబంధనలు ఉన్నా....పెట్రోల్ ను సీసాలు, క్యాన్లకు పోయకూడదన్న నిబంధన ఉంది. రెండు, మూడ్రోజులుగా పెట్రోల్, డీజిల్ కోసం జనం క్యాన్లు, సీసాలు పట్టుకుని బంకుల వద్ద బారులు తీరుతున్నారు. వారికే నిర్వాహకులు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇదే అదనుగా భావించిన కొందరు బంకు నిర్వాహకులు కొలతలు తక్కువ పోస్తున్నారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్లో అధిక ధరకు అమ్ముకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మితే నిర్వాహకులపై చర్యలతో లైసెస్సులు రద్దు చేయాలని, రెవెన్యూ, పోలీసు, సీఎస్ఓటీలు, తూ.కొ. అధికారులు అప్రమత్తమై పర్యవేక్షించాలనీ ,తనిఖీలు చేస్తూ కొరత రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




## అన్యాయం జరిగిన భవన నిర్మాణ కార్మికునికి న్యాయం చేసిన...

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** మేరెడ్ పల్లి నుంచి గచ్చిబౌలికి భవన నిర్మాణ కార్మికుడు పని చేయడానికి రోజువారీగా మోజెస్ అనే కార్మికుడు భవన నిర్మాణ కార్మికుడు గోవా కట్టడానికి పైకి ఎక్కి పనిచేస్తుండగా కార్మికునికి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోవడం అక్కడున్న కార్మికులు చూసి మేనేజ్మెంట్ కు తెలియజేయడంతో వెంటనే మేనేజ్మెంట్ స్పందించి యశోద హాస్పిటల్ కి తీసుకువెళ్లి ట్రీట్మెంట్ చేయించారు. అయినా ఫలితం లేకుండా, అతని యొక్క కుడి చేయి కి గట్టిగా షాక్ సర్క్యూట్ కావడంతో అతన్ని కుడిచెయ్యి సగం భాగం చెయ్యి తీసివేయడం జరిగింది. చికిత్స నిమిత్తం అతని కుడి చేయి ఏమి పని చేయకుండా కావడంతో అతని కుటుంబ సభ్యులు ఏం చేయాలో అర్థం కాక.. భవన నిర్మాణ యాజమాన్యాన్ని తగిన నష్టపరిహారం ఇప్పించమని ఎన్నిసార్లు అడిగినా వీళ్ళపట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉండేవాళ్లు ఆ తర్వాత ఆ కుటుంబ సభ్యులకి తగిన న్యాయం జరగాలని, తెలిసిన మిత్రుడు ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తెలుసుకొని బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వెళ్లి ఆ కుటుంబానికి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన రవి హుటాహుటిన మేనేజ్మెంట్ దగ్గరికి వెళ్లి మోజెస్ అనే కార్మికునికి ఆ కుటుంబానికి తగిన నష్టపరిహారం ఇవ్వాలని యజమాన్నంతో మాట్లాడి ఎలాగైనా కుటుంబానికి న్యాయం చేయాలని, 21,00000/- లక్షల రూపాయలు చెక్కు రూపంలో ఆ కుటుంబానికి అందివ్వడం జరిగింది. మోజస్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, నర్సింగ్, పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద నంది విగ్రహ శిలకు ప్రత్యేక పూజలు



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 28: సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న శ్రీ మహామేరు దేవాలయంలో ప్రతిష్టించబోయే ప్రపంచంలోనే ఎత్తైన, సుమారు 680 టన్నుల బరువుగల నంది విగ్రహానికి వినియోగించనున్న శిలకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ పూజా కార్యక్రమం ఎర్దనూర్ పరిధిలోని క్వారీలో డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ పాల్గొని శిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలాంటి మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తాయని, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తై, భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు.

## పేదవాడి ఆకాంక్షను నెరవేర్చేల ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి పేదవాడి ఆకాంక్షను నెరవేర్చేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల 32 ప్రధాన డిమాండ్లను ఏకకాలంలో అంగీకరించి ఆమోదించినందుకు, సమ్మె విరమింప చేసినందుకు కృతజ్ఞతగా మంగళవారం కేపీహెచ్బీ కాలనీ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజర య్యారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సమ్మె సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను కేవలం రెండు రోజుల్లోనే పరిష్కరించి వారి డిమాండ్లకు అంగీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల వెటకార ధోరణితో వ్యవహరించిందన్నారు. శంకర్ గౌడ్ తొందరపాటు నిర్ణయంతో ఆత్మహత్యకి పాల్పడడం బాధాకరమన్నారు. అతని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్మికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి జిందాబాద్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

## మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటంకి మహిళా చేతులో గుణపాఠం తప్పదు

**బిజెపి సీనియర్ నాయకులు ఏ గోపాల్ రావు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** పార్లమెంటులో 33% రిజర్వేషన్ మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటమికి మహిళలు రానున్న కాలంలో గుణపాఠం చెప్తారని శేరీ లింగంపల్లి బిజెపి సీనియర్ నాయకులు ఏ గోపాల్ రావు పేర్కొన్నారు. గోపాల్ రావు గృహంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ఇండియాకుటంపై మహిళలు ఆక్రోషంతో ఉన్నారని, ప్రతి మహిళ కాంగ్రెస్ పార్టీ మహిళలకు చేసిన అన్యాయంపై ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రతీకారం తీసుకోవాలని ఎదురుచూస్తున్నారని గోపాలరావు పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముద్ర యోజన సుకన్య సమృద్ధి మాతృ వందన ఇతర అనేక పథకాలు మహిళల కోసం ప్రవేశపెట్టారని బిజెపి పార్టీలో మహిళా బిల్లుకు సంబంధం లేకుండా చట్టసభల్లో మహిళలకు నరేంద్ర మోడీ నాయకత్వంలో తగిన ప్రాతినిధ్యం లభిస్తుందని, రాబోయే ఏ ఎన్నికలలో అయినా బిజెపి ప్రభంజనం తప్పదని ఏ గోపాలరావు పేర్కొన్నారు.



## కాలనీలో రోడ్లపై ఎవరైనా చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు

**రామకృష్ణ వీధిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తకుప్పలను శుభ్రం చేయించిన జనంపల్లి పురేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదేశాల మేరకు వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ కాలనీలో పేరుకుపోయిన చెత్త చెదారని మున్సిపల్ సిబ్బంది గత రెండు రోజుల నుంచి చెత్తకుప్పలు, మట్టి దిబ్బలు, రాళ్లు వివిధ మట్టిని తొలగించి రోడ్లన్నీ శుభ్రం చేశారు. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో తెలంగాణ ప్రభుత్వంలో కాలనీలో రోడ్లపై ఉన్న చెత్త చెదారాన్ని క్లీన్ గా ట్రాక్టర్ ద్వారా లోడ్ చేయించడం జరుగుతుందన్నారు. ఎవరైనా కాలనీవాసులు రోడ్డుపై చెత్త వేసినచో కఠిన చర్యలు తీసుకోబడునని అధ్యక్షులు కమిటీ సభ్యులు కాలనీవాసులకు తెలియజేశారు. కాలనీలో ఏ సమస్యలైనా ఎలాంటి కార్యక్రమాలైనా దగ్గర ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ శాయశక్తుల కృషి చేస్తానని, ఎల్లప్పుడూ కాలనీలో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తూ కాలనీవాసుల ఆశీస్సులతో ముందుకెళ్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది జవాన్ కుమార్, సూపర్వైజర్ రవీందర్ నాయక్, కమిటీ సభ్యులు శ్రీధర్, జి ప్రసాద్, సుధాకర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి కొత్త ఆశా కిరణం

**మెరుగు శివకృష్ణ చొరవతో ఆర్టిఫిషియల్ రైట్ హ్యాండ్ అందజేత**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని మరోసారి చాటిచెప్పే హృదయాన్ని కదిలించే సంఘటన కూకట్ పల్లిలో చోటుచేసు కుంది. కుత్బుల్లాపూర్కు చెందిన ఆశ అనే మైనారిటీ యువతి పుట్టుకతోనే కుడిచేయి చిన్నగా ఉండటంతో ఎన్నో సంవత్సరాలుగా రోజువారీ పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె పరిస్థితిని గమనించిన తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ వెంటనే స్పందించి సహాయానికి ముందుకొచ్చారు. సమస్యను గంభీరంగా తీసుకున్న ఆయన, భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసతి కేంద్రం ట్రస్ట్ను సంప్రదించి, ఆశకు ఆర్టిఫిషియల్ రైట్ హ్యాండ్ అందేలా ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. శివకృష్ణ చొరవతో ఆశకు కృత్రిమ చేయి అందడంతో ఆమె జీవితంలో నిజంగా కొత్త వెలుగు నిండింది. ఇప్పటివరకు కష్టంగా అనిపించిన అనేక పనులు ఇప్పుడు సులభంగా చేసుకునే స్థితి ఏర్పడింది. ఆమె ముఖంలో కనిపించిన ఆనందం, ఈ సహాయం విలువను స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఇంకా ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వారు చాలామంది ఉన్నారు. దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలి. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగ మహిళలకు విద్య, ఉపాధి, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆశ వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని కూడా ఆయన దాతలను మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ కేంద్రం ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర, కూకట్ పల్లి సీనియర్ జర్నలిస్టు నాగరాజు, జినుక రఘు సంధ్య, టెక్నీషియన్ రఘు, మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు. మనిషి మనసుంటే మార్పు సాధ్యమే... ఒక చేయి అందిస్తే, ఒక జీవితం వెలుగుతుంది!

## రెస్క్యూ హోం నుండి ఏడుగురు మహిళలు పరారీ

**గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ రెస్క్యూ హోం నుండి ఆదివారం రాత్రి ఏడుగురు మహిళలు పరారయ్యారు. ప్రతిరోజు రిస్క్యూ హోం కు వచ్చే నీటి వాహనం కోసం గేటు తీసిన సమయంలో వీరు ప్రహరీ గోడ దూకి తప్పించుకున్నారు. తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్న భద్రత కరువైందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. రిస్క్యూ హోమ్ సూపరింటెండెంట్ నీలిమ ఫిర్యాదుతో జగద్గిరిగుట్ట సిఐ బి వెంకటేశం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## జాతీయ స్థాయి పోటీలకు ట్రాక్‌ను సిద్ధం చేయాలి

## ఖమ్మం అథ్లెట్ల చిరకాల స్వప్నం సాకారం దిశగా పనులు వేగవంతం

## నాణ్యతలో రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణంలో ఉన్న అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులను త్వరితగతిన పూర్తి చేసి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మాణంలో ఉన్న 400 మీటర్ల అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా సింథటిక్ ట్రాక్‌ను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో క్రీడా వసతులను మెరుగు పరచడం ద్వారా జాతీయ స్థాయి పోటీలను నిర్వహించే స్థాయికి తీసుకెళ్లాలని, దీని ద్వారా స్థానిక అథ్లెట్లకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఖమ్మం అథ్లెట్ల చిరకాల స్వప్నమైన సింథటిక్ ట్రాక్ నిర్మాణం త్వరలోనే పూర్తి కావాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి తుమ్మల ఖమ్మం నగరం 18వ డివిజన్ లో పర్యటించి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, శ్రీ రామ్ హిల్స్ లో కోటి 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ అధికారులు, జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## డిఫెన్స్ ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు రావాలి....నేతిరామ్ తగేల పిలుపు

**బాలానగర్, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్‌లోని కంచన్‌బాగ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్ డిఓ) ల్యాబ్ మీటింగ్ హాల్‌లో తెలంగాణ ఆల్ ఇండియా డిఫెన్స్ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు నేతిరామ్ తగేల ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా వచ్చిన నేతిరామ్ తగేలని వివిధ డిఫెన్స్ ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఫెన్స్ రంగంలోని ఎస్సీ/ఎస్టీ అసోసియేషన్ సభ్యులు తప్పనిసరిగా ఫెడరేషన్ అఫిలియేషన్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. అతి త్వరలో తెలంగాణలో కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి, దాని ద్వారా బలమైన రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని వెల్లడించారు. పరిశ్రమలలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని జాతీయ ఎస్సీ/ఎస్టీ కమిషన్ ముందు ఉంచి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని, కార్మికులు ఐక్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ ఇంచార్జ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బాలోజీ, బీడీఎల్ మాజీ అడిషనల్ జనరల్ మేనేజర్ నరేందర్, తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కర్క నాగరాజు, లక్ష్మినారాయణ, పట్టురమేష్, మంజుల, సురేష్, కోటి తదితరులు పాల్గొన్నారు. మిదాని, బీడీఎల్, ఆర్సీఐ, డిఆర్డిఓ, డిఆర్డీఎల్, ఓడిఎఫ్, డిఎంఆర్ఎల్ వంటి వివిధ డిఫెన్స్ ల్యాబ్స్‌కు చెందిన కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశం ద్వారా డిఫెన్స్ రంగంలోని ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల ఐక్యతకు కొత్త ఊపు లభించిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## అర్చకులపై దుష్ప్రచారాలు మానుకోవాలి

### కుల దూషణ చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలీ

### ఎస్సై కి పిర్యాదు చేసిన అర్చకులు



మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల కేంద్రంలోని ప్రాచీన శివరామాలయం ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ పై సోషల్ మీడియాలో కుల దూషణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మునుగోడు ఎస్సై ఇరుగు రవి కుమార్ కు అర్చకులు వినతి పత్రం అందజేశారు..ఎస్సై సానుకూలంగా స్పందించి వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అర్చకులు తెలిపారు.మునుగోడు గ్రామ పంచాయతీ వాట్సాప్ గ్రూప్ వేదికగా చేసుకొని మునుగోడుకు చెందిన కొంత మంది వ్యక్తులు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...అర్చకులు నవీన్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా అర్చకుడిగా చేస్తూ ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నాను అని కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో చేస్తున్న వ్యాఖ్యలు కు తీవ్రంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అని ఆవేదన వ్యక్తం చేశారు.దసరా ఉత్సవాలు జరుపుతున్న సమయంలో ఉత్సవాలకు ఆటంకం కలుగచేయాలని చూశారని అన్నారు.ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. .శివాలయంలో కేవలం బ్రాహ్మణులు మాత్రమే పూజలు నిర్వహించాలని అవమానిస్తున్న వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు..ముందు ముందు ఏ అర్చకుడిపై కూడా సోషల్ మీడియాలో కానీ వ్యక్తిగతంగా కానీ విమర్శలు చేసేది మానుకోవాలని హెచ్చరించారు.శ్రీరామోజు బుచ్చిరామాచారి,శ్రీరామోజు మహేష్,గుంటోజు సల్వాచారి,శిలోజు విష్ణు, చొల్లేటి నాగశేఖర్, దామోదర్,శ్రవణ్,వెంకటచారి,రామకృష్ణ,బొల్లోజు శ్రీకాంత్ చారి,నాగేంద్ర,జిల్లా సంఘం నాయకులు, వివిధ గ్రామాల అర్చకులు పాల్గొన్నారు..



# మెగా జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**3,200 ఖాళీల భర్తీ లక్ష్యంగా మెగా జాబ్ మేళా**

**80కి పైగా కంపెనీల భాగస్వామ్యంతో భారీ ఉపాధి వేదిక**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశమై మే 4న నిర్వహించనున్న జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, అందులో మెగా జాబ్ మేళా ఒక ముఖ్య కార్యక్రమమని పేర్కొన్నారు. జాబ్ మేళా ద్వారా మొత్తం 3,200 ఖాళీలను భర్తీ చేయనున్నామని, సుమారు మూడు రెట్లు అంటే 10 వేల మంది యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించి, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరైన వేదికను ఎంపిక చేయాలని ఆదేశించారు. యువతను పెద్ద ఎత్తున సమీకరించేలా ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ చానెల్స్, పత్రికలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. మెగా జాబ్ మేళాలో 80కి పైగా కంపెనీలు పాల్గొననున్నందున, వేదిక ఎంపికకు ముందు పోలీసు శాఖతో సమన్వయం చేయాలని, ప్రతి జిల్లాఅధికారి తనకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేదిక విశాలంగా ఉండి, వేచి ఉండే ప్రదేశం, కూర్చునే సదుపాయాలు, కంపెనీల స్టాల్స్ ఏర్పాటు చేసుకునే స్థలం ఉండాలని, ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా ఉండాలని తెలిపారు. తాగునీరు, ఈవెంట్ కోఆర్డినేటర్లు, దిశా నిర్దేశక బోర్డులు, సైన్ బోర్డులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెగా జాబ్ మేళా వేదికలో హై స్పీడ్ ఇంటర్నెట్, సాంకేతిక సిబ్బంది, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు వంటి ఐటీ మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, సరిపడా పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, పట్టణంలో వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, క్యూఆర్ కోడ్ ద్వారా కంపెనీల వివరాలు, ఖాళీల సంఖ్య, అర్హతలు వంటి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలని తెలిపారు. గాూఖ ద్వారా 80కి పైగా కంపెనీలు ఉదయం సమయానికే వేదికకు చేరుకునేలా చూడాలని, వారికి నగరంలో వసతి వంటి సదుపాయాలు సమకూర్చాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని సూచించారు. అభ్యర్థుల నమోదు, ఇంటర్వ్యూల నిర్వహణ, కంపెనీల సమన్వయం, యువత సమీకరణ వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళిక తో వ్యవహరించాలని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డివైఎస్ఓ సునీల్, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ డబ్ల్యూ.జె. ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, అసిస్టెంట్ డైరెక్టర్ ఇండస్ట్రీస్ ఈ. నకుల్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుమాధవ్, ఈడీఎం దుర్గ ప్రసాద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ దివాకర టి.ఎస్ కు టీఎన్జీవోస్ యూనియన్ ఘన స్వాగతం




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టి.ఎస్ ని ఈరోజు ఐ.డి.ఓ.సి. కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటానని, సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఉద్యోగ సంఘాలు ప్రజల్లో మంచి పేరు, విశ్వాసం సంపాదించేలా పని చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరేలా కృషి చేయాలని అన్నారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, సంఘాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ గారిని కోరారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల దిశగా తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్.జైపాల్, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్, అస్లాం ఖాన్, లలిత కుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, ఏలూరీ కోణార్ హరికృష్ణ, రాధిక రెడ్డి, టీఎన్జీవోస్ కల్లూరు యూనిట్ అధ్యక్షులు కె.పెద్ద పుల్లయ్య, రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షులు ఎం వీరయ్య, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు ఫజల్, మెడికల్ ఫోరం అధ్యక్షులు సైదులు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్ టీఎన్జీవోస్ నాయకులు వెక్కిరాల శ్రీనివాస్, శంకర్, చంద్రశేఖర్, పవన్, వెంకట్ రెడ్డి, కోమలి, అబ్దుల్ రావుఫ్, విజయలక్ష్మి, ఫాతిమా, రమ్య, దేవేందర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## యెల్లమ్మ జాతరలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 28: పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సమీపంలోని యెల్లమ్మ ఆలయంలో నిర్వహించిన యెల్లమ్మ జాతర వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన యెల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను కాపాడుతూ ఇటువంటి జాతరలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరమేష్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, బల్ల నర్సింగ్, చరణ్, రాములు తదితర నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 29-4-2026


# ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే కందాల రూ 2 లక్షల ఐదు వేలు విరాళం

**మే 9 నుండి 12 వరకు స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం**

**11న భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అనునిత్యం తన దైవభక్తిని చాటుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ నూతన దేవాలయం నిర్మాణం జరిగిన విరాళాలు అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. తాజాగా నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో “స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి కందాళ ఉపేందర్ రెడ్డి రెండు లక్షల ఐదు వేల రూపాయలు విరాళం అందించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన ఆలయాలు చర్చిలు, మసీదులు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సహకారంతోనే అత్యంత అందంగా అద్భుతంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. వారి చలువతోనే నియోజకవర్గంలో అనేకమంది అనారోగ్య కారణాలతో మరణించిన బాధిత కుటుంబాలకు తన సొంత ఖర్చులతో పదివేల రూపాయల స్కీముతో పాటు రోడ్డు ప్రమాదాలలో గాయపడిన బాధిత కుటుంబాలకు, పై చదువులు చదువుకునేందుకు పేద విద్యార్థులకు కోట్లాది రూపాయలు అందించి ఆదుకున్నారన్నారు. రాబోయే రోజుల్లోనూ ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి, సహకరించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్యకు దేవాలయ నిర్మాణ కమిటీ, భైరవునిపల్లి గ్రామ గౌధ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మే నెల 11న శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భైరవునిపల్లి గ్రామంలో మే 9 నుండి 12 వరకు జరుగే శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట ఖర్చులతో పాటు మే 11 న అన్నదాన కార్యక్రమాన్ని కూడా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, విజయమ్మ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘీయులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ, భైరవునిపల్లి గౌడ సంఘం తెలిపారు.



# అనుమతి లేకుండా నడుస్తున్న కాకరవాయి శ్రీరామ విద్యాలయం మూసివేత

**ప్రభుత్వ ఆదేశాలతో చర్యలు తీసుకున్న విద్యాశాఖ అధికారులు.**

**ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన విద్యాసంస్థపై చర్య.**

**రికార్డులు స్వాధీనం... పాఠశాల తక్షణ మూసివేత.**

**విద్యాశాఖ హెచ్చరికలు... అక్రమాలపై కఠిన చర్యలు మండల ఎంఈఓ, శ్రీ ఎం శ్రీనివాసరావు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో అనుమతి లేకుండా నడుస్తున్న శ్రీరామ విద్యాలయంపై విద్యాశాఖ అధికారులు,కఠిన చర్యలు తీసుకున్నారు,ప్రభుత్వ ఆదేశాల మేరకు,తిరుమలాయపాలెం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) శ్రీ ఎం. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలను మూసివేయించడం జరిగింది.వివరాల ప్రకారం, సంబంధిత పాఠశాల అనుమతులు లేకుండా నడుస్తున్నట్టు అధికారులకు సమాచారం అందడంతో వెంటనే పరిశీలన చేపట్టారు. పరిశీలనలో పాఠశాల ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్నట్టు గుర్తించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలపై చర్యలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు పాఠశాలలోని అన్ని రికార్డులు, అడ్మిషన్ వివరాలు, ఇతర సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. రికార్డుల హ్యాండ్ ఓవర్ ప్రక్రియను పూర్తిచేసి, పాఠశాలను తక్షణమే మూసివేశారు.ఈ ఘటనతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడపకూడదని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ చర్యలో స్థానిక విద్యాశాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# కొంగర కలాన్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక...!

**న్యూ గెలాక్సీ పబ్లిక్ స్కూల్ లో టిబి ముక్త్ భారత్ కార్యక్రమం**

**హెల్త్ క్యాంపులో 120 మందికి రక్త పరీక్షలు 20 మందికి ఎక్స్ రేలు నిర్వహించిన వైద్య బృందం**





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** లిటిబి రహిత దేశంగా భారతదేశం రూపుదిద్దుకోవాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టిబి ముక్త్ భారత్ లోని భాగంగా ఆదిభట్ల జిహెచ్ఎంసి పరిధిలోని కొంగరకలాన్ గ్రామంలోఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో న్యూ గాలక్సీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోని భాగంగా మేఘ హెల్త్ క్యాంపు నిర్వహించారు,రంగారెడ్డి జిల్లా పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పాపారావు మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో టీబీ నిర్మూలన చేసినప్పుడే దేశం నుండి టీబీ నీ నిర్మూలించవచ్చునని తెలిపారు ఇబ్రహీంపట్నం డిప్యూటీ డిఎం హెచ్వో డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ.. టీబీ తొందరగా నయం అయ్యే జబ్బు అని సకాలంలో మందులు వాడినట్లయితే తిరిగి మామూలు మనుషులు కావచ్చునని తెలిపారు కొంగరలోని న్యూ గెలాక్సీ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి క్యాంపుకు ఎలిమినేడు వైద్యులు డాక్టర్ రాజలక్ష్మి డాక్టర్ విశ్వనాథ్ డాక్టర్ జనార్ధన్ తో పాటు జిల్లా టిబి రేడియోగ్రాఫర్ శ్రీనివాస్ రెడ్డి టెక్నీషియన్ జై హింద్ సూపర్వైజర్ శివ మల్లిక. కోఆర్డినేటర్ జ్యోతి,పాఠశాల చైర్మన్ నర్సింగ్ నాయక్ సూపర్వైజర్ అజయ్ కుమార్ ల్యాబ్ టెక్నీషియన్ మోహన్ రావు,వేణు, స్టాఫ్ నర్స్ ఉష అరుణ హెచ్ ఈ ఓ లు టైటాన్స్ షౌకత్ ఆలీ,నర్స్ మరియమ్మ, ఆశాలు అనిత, సునీత,సబిత, రాణి పాల్గొన్నారు ఈ క్యాంపులో సుమారు 120 మందికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందన్నారు, అలాగే దగ్గు దమ్ము ఉన్న 20 మందికి ఉచితంగా ఎక్రేలు నిర్వహించమని సూపర్వైజర్ అజయ్ కుమార్ తెలిపారు.

# వేధింపులపై వెంటనే ఫిర్యాదు చేయాలి

**సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్.ఐ. హైమ**



**మంచిర్యాల, ఏప్రిల్ 28 (క్రైమ్ మిర్రర్) :** మహిళలు,విద్యార్థినులు వేధింపులకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్.ఐ.హైమ సూచించారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మంచిర్యాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో జరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఐ. హైమ మహిళలు, పిల్లల భద్రత, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.వేధింపులు ఎదురైతే వెంటనే డయల్ 100కు లేదా షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగిన నేపథ్యంలో సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.ఆన్‌లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు.లింగ సమానత్వం సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ మహిళలు, పురుషులు సమాన హక్కులు పొందేలా కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, 18 సంవత్సరాల లోపు బాలికల వివాహాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాచారం తెలిసిన వెంటనే హెల్ప్‌లైన్ 1098కు తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, అసిస్టెంట్ ప్రొఫెసర్ వనజ, అధ్యాపకులు,షీ టీమ్ సిబ్బంది సతీష్,జ్యోతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సి.ఎం పర్యటనను అడ్డుకుంటామన్న ఫ్యాబ్ సిటీ భూ నిర్వాసితులు...!

**రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెల్తనని సర్దిచెప్పిన సీఐ లక్ష్మీ నారాయణ రెడ్డి**

**రైతుల సమస్యలు పరిష్కరించకుంటే భూ పోరాటం తప్పదు --- భు నిర్వాసితులు**



**మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం ఫ్యాబ్ సిటీ (వ-ఎఠ్ఎ) భూ నిర్వాసిత రైతుల దీక్ష 12 వ రోజుకు కు చేరుకున్న సందర్భంగా సి పి ఐ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య రైతులు చేపడుతున్న దీక్ష స్థలానికి హాజరయ్యారు ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ....రైతులు 12 రోజుల నుండి దీక్ష చేస్తున్న టి జి ఐ ఐ సి,రెవెన్యూ అధికారులో ఎలాంటి చలనం లేదని ఎద్దవ చేశారు రైతుల తో కలిసి మీర్ఖాన్ పేట్ ఫ్యూచర్ సిటీలో కమిషనరేట్ కార్యాలయానికి భూమి పూజ నిర్వహించడానికి వెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటను అడ్డుకుంటామని హెచ్చరించడంతో..సమాచారం అందుకున్న పోలీసులు హుటా హుటిన దీక్ష స్థలానికి చేరుకొని రైతులను అక్కడి నుండి ఎక్కడికి వెళ్లకుండా దిగ్బంధించారు రైతుల కు వారి న్యాయపరమైన డిమాండ్ల ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని పహాడి షరీఫ్ సి ఐ లక్ష్మీనారాయణ రెడ్డి తెలపడంతో వారి హామీ మేరకు రైతులు సి ఎం ఫ్యూచర్ సిటీ పర్యటనను అడ్డుకోబోమని రైతులు పోలీసులుకు హామీ ఇవ్వడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.త్వరలో రైతులకు న్యాయం చేయని ఎడల తిరిగి భూ పోరాటం యధావిధిగా కొనసాగిస్తామని రైతులు హెచ్చరించారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి...

**దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు....**



**దేవరకొండ టౌన్ ఏప్రిల్ 28 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి...:** మంగళవారం రోజు దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామం వద్ద ఉన్న తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మరియు కేజీబీవీ దేవరకొండ నందు మహిళల హక్కులపై బాల్యవివాహాల నిర్మూలనపై మారకద్రవ్యాలపై సైబర్ క్రైమ్ నేరాలపై.మిషన్ వాత్సల్య పథకం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ.... బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేయాలని అదేవిధంగా విద్యార్థులు మంచిగా చదువుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలోఎంపీడీవో దానియేలు ఐసిడిఎస్ సీడీపీఓ చంద్రకళ కేజీబీవీ ఎస్ ఓ సావిత్రి మైనంపల్లి సర్పంచ్ రామ్ సింగ్ నాయక్ , బాలల హక్కుల రక్షణ కమిటీ సభ్యులు అంజలి.తేజస్విని. మెడికల్ సూపర్ వైజర్ సఫియా బేగం సూపర్వైజర్లు విజయలక్ష్మి చిట్టెమ్మ, ఎన్ రాధ ఎపిఎం విజయలక్ష్మి ఏఎన్ఎంలు విజయ. స్వాతి అంగన్వాడీ టీచర్లు కమలమ్మ. బుజ్జి. లచ్చి. ప్రిన్సిపాల్ హరిప్రియ కళాశాల స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు..

# సందేశంతో ఓ అందాల రాక్షసి

స్వీయ దర్శకత్వంలో షెరాజ్ మెహదీ హీరోగా నటించిన చిత్రం 'ఓ అందాల రాక్షసి'. స్కై ఈజ్ ది లిమిట్ స్టూడియోస్ పతాకంపై సురీందర్ కౌర్ నిర్మించారు. గతంలోనే ఈ సినిమా విడుదలైంది. తాజాగా ప్రేక్షకుల అభ్యర్థన మేరకు ఈ చిత్రాన్ని ఈ నెల 24న రీరిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఇటీవల మీడియా సమావేశాన్ని నిర్వహించారు. మహిళా ప్రధాన చిత్రమిదని, చక్కటి సందేశంతో ఆకట్టుకుంటుందని, సమాజంలో అమాయక మహిళలు ఎలా మోసపోతున్నారనే అంశాన్ని చూపించడంతో పాటు మోసాలకు పాల్పడేవారికి శిక్ష తప్పదనే సందేశాన్ని కూడా అందించామని మేకర్స్ తెలిపారు. విహాన్షి హెగాడే, కృతివర్మ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం, దర్శకత్వం: షెరాజ్ మెహదీ.





# వ్యసనం.. ఓ మానసిక రోగం

ఏ వ్యసనమైనా విలాసం కాదనీ, అది ఓ మానసిక రోగమని అంటున్నది బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. షూటింగ్‌లతో ఎప్పుడూ బిజీగా ఉండే జాన్వీ.. సామాజిక అంశాలపైనా బాధ్యతతో వ్యవహరిస్తుంటుంది. మద్యపానం, దాని వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తుంటుంది. ఇటీవల ఓ స్వచ్ఛంద సంస్థతో కలిసి.. మద్యపానంపై ఓ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నది. ఈ సందర్భంగా మద్యపానం, దాని వల్ల కలిగే ఇబ్బందుల గురించి కీలక వ్యాఖ్యలు చేసింది. "మద్యానికి బానిసలైన వ్యక్తులను, వారి వ్యక్తిత్వాన్ని ఎవరూ తక్కువ చేయొద్దు. నిజానికి మద్యపానంతో పాటు ఏ వ్యసనమైనా.. చెడు అలవాటు కాదు. ఒక మానసిక సమస్య మాత్రమే. ఒత్తిడి, బాధలు, వ్యక్తిగత సమస్యల వల్లే చాలామంది వాటికి అలవాటు పడతారు. అలాంటివారిని నేరస్తుల్లా కాకుండా.. రోగుల్లా చూడాలి. వారిని విమర్శించడం, దూరంగా ఉంచడం వంటివి చేయొద్దు. వారికి ప్రేమను పంచాలి. తోటివారి నుంచి సానుభూతి, మద్దతు లభిస్తేనే అలాంటి వారు త్వరగా మారతారు" అంటూ చెప్పుకొచ్చింది జాన్వీ. మద్యపానం తన జీవితంపైనా ప్రభావం చూపిందని వెల్లడించింది. "నేను కూడా అప్పుడప్పుడూ మద్యం తీసుకునేదాన్ని. కానీ, కొన్నిరోజులకు నాకు తెలియకుండానే దానికి బానిసగా మారిపోయా! వ్యసనం అంటే మనతో ఎవరో అపరిచిత వ్యక్తి ఉనట్టే అనిపిస్తుంది. మన ప్రవర్తన పూర్తిగా మారిపోతుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కూడా జాగ్రత్తగా అడుగులు వేయాల్సి వచ్చేది. ఈ అలవాటు గురించి గతంలో నేనెప్పుడూ మాట్లాడలేదు. కానీ, నా చుట్టూ ఉన్నవాళ్లు కూడా ఈ సమస్యతో బాధపడటం చూసిన తర్వాత, ఇది మానసిక ఆరోగ్య సమస్య అని అర్థమైంది. ఈ వ్యసనం వల్ల జీవితంలో ఎన్నో కోల్పోతామనీ, ఎంతో నష్టపోతామని తెలిసిన తర్వాత.. ఏం చేయాలనే దానిపై అవగాహన వచ్చింది" అంటూ చెప్పుకొచ్చింది. ఇక సినిమాల విషయానికి వస్తే.. దేవర చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది జాన్వీ. ప్రస్తుతం రామ్ చరణ్ సరసన పెద్దిలో నటిస్తున్నది. ఈ సినిమా త్వరలోనే విడుదల కానున్నది.



# హారర్ థ్రిల్లర్ '418'

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్, అగ్ర దర్శకుడు ప్రశాంత్‌నీల్ భాగస్వామ్యంలో తెరకెక్కుతున్న తాజా చిత్రానికి '418' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కీర్తన్ నాదగౌడ దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రశాంత్‌నీల్ సమర్పకుడు. సూర్యరాజ్, హనురెడ్డి, ప్రీతి పగడాల ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు. ఓ గ్రామంలోని మెడికల్ కాలేజ్ నేపథ్యంలో జరిగే కథ ఇదని, సైన్స్, మూఢనమ్మకాల మధ్య అర్థంకాని ఓ రహస్యాన్ని ఛేదించే క్రమంలో ఆద్యంతం ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: వెంకీ జీ, సంభాషణలు: మోహన్ బి ఎస్, దర్శకత్వం: కీర్తన్ నాదగౌడ.



# ఒకవేళ అనుష్క అలా చేస్తే.. నిజంగా షాకింగే

హీరోయిన్ అనుష్క శెట్టి బయట కనిపించి చాలా ఏళ్లు గడిచిపోయింది. 'బాహుబలి' తర్వాత పాన్ ఇండియా క్రేజ్ వచ్చినప్పటికీ ఆచితూచి సినిమాలూ చేస్తూ వస్తోంది. అయితే 'సైజ్ జీరో' చేసిన తర్వాత ఈమెకు బరువు సమస్యలు రావడంతో మూవీస్ అయితే చేస్తోంది గానీ ప్రచారానికి మాత్రం నో చెబుతూనే వస్తోంది. గతేడాది 'ఘాటీ' చిత్రం చేసింది. దీని ప్రమోషన్‌లోనైనా కనిపిస్తుందేమోనని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేం జరగలేదు. అలాంటిది ఇప్పుడు చిత్రమైన రూమర్ వినిపిస్తోంది. అనుష్క ఇప్పటివరకు తెలుగు, తమిళంలో మాత్రమే సినిమాలు చేసింది. తొలిసారి మలయాళంలో 'కథనార్' అనే మూవీలో నటించింది. రీసెంట్‌గానే తెలుగు వెర్షన్ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. ఇందులో స్వీటీని ఒకటి రెండు షాట్స్‌కే పరిమితం చేయడంతో ఆమె ఫ్యాన్స్ కాస్త డిసప్పాయింట్ అయ్యారు. అయితే ఎప్పుడూ లేని విధంగా ఈ చిత్ర ప్రచారానికి అనుష్క.. ఏకంగా హైదరాబాద్ వస్తుందని టాక్ వినిపిస్తోంది. కానీ ఆడియెన్స్ మాత్రం నమ్మట్లేదు. ఎందుకంటే తెలుగులో నేరుగా సినిమాలు చేసినప్పుడే వాటిని ప్రమోట్ చేసేందుకు బయటకు రాలేదు. అలాంటిది ఓ మలయాళ డబ్బింగ్ చిత్రం కోసం హైదరాబాద్ వస్తుందా? సందేహమే అని మాట్లాడుకుంటున్నారు. ఈ ఏడాది ద్వితియార్థంలోనే మూవీ థియేటర్లలోకి వస్తుందని అధికారికంగా ప్రకటించారు. కానీ ఏ నెల అనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. 9వ శతాబ్దానికి చెందిన కథనార్ అనే క్రైస్తవ మతప్రచారకుడి జీవితం ఆధారంగా దీన్ని తెరకెక్కిస్తున్నారు.



# కష్టకాలంలో తన కుటుంబం అండగా నిలిచిందన్న హన్సిక

తెలుగు, తమిళ చిత్రాలతో 'యాపిల్ బ్యూటీ'గా పేరు తెచ్చుకున్న హన్సిక, తన విడాకుల వార్తలపై ఎట్టకేలకు మౌనం వీడారు. భర్త సోహెల్ కతురియాతో నాలుగేళ్ల బంధానికి స్వస్తి పలుకుతూ ముంబై కోర్టులో విడాకులు తీసుకున్నట్లు వస్తున్న వార్తలపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. "మనం తప్పు ట్రైన్ ఎక్కామని తెలిసినప్పుడు, వీలైనంత త్వరగా దిగిపోవడమే మంచిది" అంటూ వైవాహిక బంధం ముగియడంపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. తన నిర్ణయం పట్ల తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆమె స్పష్టం చేశారు. జనాలకు హెడ్ లైన్స్, క్లిక్ బైట్స్ కావాలి కానీ, తనకు వ్యక్తిగత ప్రశాంతత అంతకంటే ముఖ్యమని హన్సిక పేర్కొన్నారు. విడాకుల తర్వాత మానసిక ప్రశాంతత కోసం జపాన్ వెళ్లి వచ్చానని, ఈ కష్టకాలంలో తన కుటుంబం అండగా నిలిచిందని తెలిపారు. 2022లో అట్టహాసంగా జరిగిన ఈ వివాహం, ఓటీటీలో డాక్యుమెంటరీగా కూడా విడుదలైంది. అప్పట్లో హన్సిక తన స్నేహితురాలి మాజీ భర్త అయిన సోహెల్ ను పెళ్లాడడం చర్చనీయాంశం అయింది. ఇప్పుడు వీరిద్దరి బంధం కూడా ముగియడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఏదేమైనా, తన శ్రేయస్సుకే ప్రాధాన్యతనిస్తూ హన్సిక తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.